భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

తెలుగు దినపత్రిక

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 258 ఆదివారం , అక్టోబర్ 18, 2026 , పేజీలు - 12 వెల : 1 /-

వయసు ఆధారిత ఆంక్షలు వద్దు

పిల్లల భద్రత, ఇంటర్నెట్ స్వేచ్ఛ రెండూ ముఖ్యమే: సుప్రీంకోర్టు

ఆన్‌లైన్ వేధింపుల నివారణకు కఠిన నిబంధనలు అమలు చేయాలి

రష్యా చమురుపై ఆంక్షలు ఎత్తివేసిన ట్రంప్

- భారత్, చైనాలకు ఊరట..

ఉక్రెయిన్ తీవ్ర ఆగ్రహం

బంగ్లాదేశ్ రిసార్టులో ఘోర అగ్నిప్రమాదం

- 10 మంది మృతి.. 9 మందికి గాయాలు
- మరికొందరి ఆచూకీ గల్లంతు

ఢాకా,అక్టోబర్ 17 :బంగ్లాదేశ్‌లోని ప్ర ముఖ పర్యాటక ప్రాంతం కాక్స్ బజార్‌లో ఘోర అగ్నిప్ర మా దం చోటుచేసుకుంది. ఇనానీ ప్రాంతంలోని పటువార్టెక్ బీచ్ సమీపంలో ఉన్న ఓ సముద్రతీర విడిది కేంద్రంలో శనివారం తెల్లవారుజామున మంటలు చెలరేగడంతో 10 మంది

మిగతా2లో...

రైతుల భూమికి భరోసా.. సాగునీటి ప్రాజెక్టుకు కొత్త ప్రతిపాదనలు!

● సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ ● పైపుల కాలువలతో 9,767 ఎకరాల భూమి ఆదా.. రూ.2,148 కోట్ల వ్యయం తగ్గించే అవకాశం

హైదరాబాద్,అక్టోబర్ 17 :రైతుల భూములను కాపాడటంతో పాటు సాగునీటి ప్రాజెక్టుల వ్యయాన్ని తగ్గించడం, ఆయిల్‌పామ్ తోటల్లో విద్యుత్తు ప్రమాదాలను నివారించడం లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పలు లేఖలు అందజేసి, సీతారామ ఎత్తిపోతల పథకంలో సాధ్యమైన ప్రాంతాల్లో పైపుల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. **రూ.2,148 కోట్ల వరకు ఆదా**సీతారామ ప్రాజెక్టు పంపిణీ కాలువలను పైపుల వ్యవస్థగా మార్చితే సుమారు 9,767 ఎకరాల భూమి ఆదా కావడంతో పాటు భూసేకరణ వ్యయంలో

మిగతా2లో...

విద్యార్థినులపై పోలీసుల దౌర్జన్యం సిగ్గుచేటు

- ప్రశ్నించే గొంతులను అణచివేసే కుట్ర జరుగుతోంది: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,అక్టోబర్ 17 : ప్రజాస్వామ్యం కోసం గొంతెత్తిన విద్యార్థినులపై ఢిల్లీ పోలీసులు దౌర్జన్యానికి పాల్పడటం సిగ్గుచేటని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు. విద్యార్థులను

మిగతా2లో...

నీరు, విద్యుత్ పొదుపుగా వినియోగించాలి

● ఎల్‌నినో ప్రభావంతో మారుతున్న వాతావరణ పరిస్థితులు ● రాష్ట్రంలో విద్యుత్ అవసరం 20 వేల మెగావాట్లు: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్,అక్టోబర్ 17 : ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు పిలుపునిచ్చారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ నీరు, విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అవసరమైన మేరకే వనరులను వినియోగిస్తూ వృథాను అరికట్టాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బతుకమ్మ యువ చిత్ర నిర్మాతల పురస్కారాల ప్రదానోత్సవంలో భట్టి విక్రమార్క పాల్గొని విజేతలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన

మిగతా2లో...

గోదావరి - కావేరి అనుసంధానం ముసుగులో మరో కుట్ర!

తెలంగాణ జల హక్కులకు ముప్పు కలిగించే ప్రయత్నాలు: హరీశ్‌రావు ఆందోళన

హైదరాబాద్,అక్టోబర్ 17 :గోదావరికావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టు పేరుతో తెలంగాణ నీటి ప్రయోజనాలకు నష్టం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం ప్రాజెక్టు మార్గాన్ని పోలవరం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తోందని

మిగతా2లో...

ప్రకృతి ఆరాధనే బతుకమ్మ

- తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్ 17 : తెలంగాణ ఆడపడుచులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆడపడుచులంతా బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సీఎం ఆకాంక్షించారు. తెలంగాణ అస్తిత్వాన్ని

మిగతా2లో...

పర్యాటక కేంద్రంగా ఎల్లమ్మ చెరువు

హుస్నాబాద్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

గాజు వంతెన, గుట్టను పర్యాటక ప్రాంతాలుగా

తీర్చిదిద్దుతాం: మంత్రి పొన్నం ప్రభాకర్

క్లిష్ట పరిస్థితుల్లో బీజేపీకి విదేశీ నినాదమే ఆధారం!

- మోదీ పాలనలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదు: పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్



వయసు ఆధారిత ఆంక్షలు వద్దు

న్యూఢిల్లీ,అక్టోబర్ 17 : ఇంటర్నెట్ వినియోగించుకునే హక్కు పెద్దలతో పాటు పిల్లలకూ ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వయసును ప్రాతిపదికగా తీసుకుని ఇంటర్నెట్ వినియోగంపై పూర్తిస్థాయి ఆంక్షలు విధించడం సమంజసం కాదని పేర్కొంది. ఇలాంటి పరిమితుల వల్ల పిల్లలు రహ స్యంగా ఇంటర్నెట్‌ను వినియోగించే ప్రమాదం ఉందని, ఆన్‌లైన్‌లో వేధింపులు లేదా బెదిరింపులు ఎదురైనా తల్లిదండ్రులకు చెప్పేందుకు వెనుకాడే అవకాశం ఉందని అభిప్రాయపడింది.జస్టిస్ జె.బి. పార్థీవాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఇంటర్నెట్ సృజనాత్మక వ్యక్తీకరణకు, సమాచార మార్పిడికి, విద్యాభ్యాసానికి ఉపయోగపడుతుందని పేర్కొంది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని పిల్లలకు, ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులకు ఆన్‌లైన్ వేదికలు ఎంతో సహాయపడుతున్నాయని తెలిపింది. అదే సమయంలో పిల్లలను ఆన్‌లైన్ లైంగిక వేధింపుల నుంచి రక్షించాల్సిన అవసరాన్ని ధర్మాసనం గుర్తుచే సింది. హానికరమైన సమాచారాన్ని గుర్తించి తొలగించడంలో సామాజిక మాధ్యమ వేదికలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించింది. పిల్లల ఖాతాల భద్రత కోసం ప్రత్యేకంగా 'బాలల భద్రతా విధానం' ప్రవేశపె ట్టడం మంచిదని అభిప్రాయ పడింది. చిన్నా రులకు ఇంటర్నెట్ సదుపాయాన్ని పూర్తిగా నిరాకరించడం కాకుండా, వారి భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రనికి సూచించింది. సురక్షితమైన డిజి టల్ వాతావరణం కల్పించేందుకు సామాజిక మాధ్య మాల్లో లైంగిక వేధింపులకు సంబంధించిన సమా చారాన్ని తొలగిం చేలా కఠిన నిబంధనలు అమలు చేయాలని పేర్కొంది.

పర్యాటక కేంద్రంగా ఎల్లమ్మ చెరువు

సిద్దిపేట,అక్టోబర్ 17 : హుస్నాబాద్ పట్టణంలోని చారిత్రక ఎల్లమ్మ చెరువును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. చెరువుతో పాటు గాజు వంతెన, సమీపంలోని గుట్టను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఎల్లమ్మ చెరువు వద్ద చేపట్టిన సుందరీకరణ పనులు, పండుగ ఏర్పాట్లను మంత్రి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. పండుగకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.హుస్నాబాద్ నియోజకవర్గాన్ని పర్యాటకం, విద్య, వైద్యం, క్రీడలు, రహదారులు, సాగునీటి రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. పట్టణానికి కబడ్డీ అకాడమీతో పాటు ఈత కొలను కూడా మంజూరైనట్లు చెప్పారు.2007లో శంకుస్థాపన చేసిన గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన అడ్డంకులు తొలగిపోయాయని, ప్రస్తుతం కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ జరుగుతోందని వివరించారు. ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి వెల్లడించారు.ఎల్లమ్మ చెరువు అభివృద్ధితో హుస్నాబాద్ ప్రాంతానికి పర్యాటకంగా మరింత గుర్తింపు రావడంతో పాటు స్థానికంగా ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఆరోగ్యంపై దృష్టి సారించాలి.. క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలి: మంత్రి శ్రీధర్‌బాబు

వరంగల్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం.. త్వరలో విమానాశ్రయం, హనుమకొండలో ఐటీ టవర్

హనుమకొండ,అక్టోబర్ 17 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. వ్యాయామం, క్రీడలు, ధ్యానం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చని తెలిపారు.నాయిని విశాల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రై సిటీస్ హాఫ్ మారథాన్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. జాతీయ సాంకేతిక విద్యాసంస్థ నుంచి హయగ్రీవాచారి మైదానం వరకు జరిగిన ఈ పరుగులో 5, 10, 21 కిలోమీటర్ల విభాగాలను ఏర్పాటు చేశారు. యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు.హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా వరంగల్ నిలుస్తోందని శ్రీధర్‌బాబు అన్నారు. వరంగల్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. త్వరలో వరంగల్ విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, హనుమకొండలో ఐటీ టవర్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి, యువతకు తగిన అవకాశాలు కల్పించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల భూమికి భరోసా.. సాగునీటి ప్రాజెక్టుకు కొత్త ప్రతిపాదనలు!

(మొదటి పేజీ తరువాయి)

రూ.2,148.74 కోట్ల వరకు తగ్గింపు సాధ్యమవుతుందని మంత్రి అంచనా వివరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 6.74 లక్షల ఎకరాలకు సాగునీటి ప్రయోజనం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. భూముల సేకరణతో రైతులకు ఇబ్బందులు కలగకుండా, పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.**ఆయిల్‌పామ్ తోటల్లో విద్యుత్తు ప్రమాదాల నివారణ**ఆయిల్‌పామ్ చెట్ల ఆకులు, కొమ్మలు విద్యుత్తు తీగలకు తగలడం వల్ల సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు ఏర్పడుతున్నాయని మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 11 కేవీ విద్యుత్తు లైన్లకు కవర్డ్ కండక్టర్లు, అవసరమైన చోట తక్కువ వోల్టేజీ లైన్లకు ప్రత్యేక కేబుళ్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కొత్త, పాత తోటల్లో దశలవారీగా మార్పులు చేపట్టేందుకు రాష్ట్రస్థాయి ఉమ్మడి విధానం రూపొందించాలని కోరారు.**దుమ్ముగూడెం వద్ద నీటి నిల్వకు చర్యలు**దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద ఇసుక బస్తాలతో తాత్కాలికంగా నీటిని నిల్వ చేసి సుమారు ఒక టీఎంసీ నీటిని వినియోగించుకునే అవకాశాన్ని మంత్రి వివరించారు. సుమారు రూ.30 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టవచ్చని తెలిపారు. దీనివల్ల సాగు, తాగునీటి అవసరాలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. **ఖమ్మం అభివృద్ధికి నిధులు కోరిన మంత్రి**ఖమ్మం నగరంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ, తాగునీటి పథకాలకు సంబంధించిన నివేదికలను ఆమోదించి నిధులు విడుదల చేయాలని మంత్రి కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే యాతాలకుంట టన్నెల్ పనులను త్వరగా పూర్తి చేసి సత్తుపల్లి, వేంసూరు, అశ్వారావుపేట, దమ్మపేట ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించాలని కోరారు.

నీరు, విద్యుత్ పొదుపుగా వినియోగించాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ, గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రంగా ఉండేదని, ప్రస్తుతం అందుకు భిన్నంగా వాతావరణ పరిస్థితులు మారుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు చలి నుంచి రక్షించుకునేందుకు జాగ్రత్తలు తీసుకునేవారని, ప్రస్తుతం వేడి నుంచి కాపాడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.వాతావరణంలో వస్తున్న మార్పులు ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో నీరు, విద్యుత్ వంటి కీలక వనరులను బాధ్యతాయుతంగా వినియోగించడం అవసరమని తెలిపారు.రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ అవసరం 20 వేల మెగావాటాలకు చేరిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు విద్యుత్‌ను అనవసరంగా వినియోగించకుండా పొదుపు చర్యలు పాటించాలని సూచించారు. నీటిని కూడా వృథా చేయకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వినియోగించాలని పిలుపునిచ్చారు.

క్లిష్ట పరిస్థితుల్లో బీజేపీకి విదేశీ నినాదమే ఆధారం!

హైదరాబాద్, అక్టోబర్ 17 : క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడల్లా విదేశీ అంశాలను తెరపైకి తీసుకురావడం బీజేపీకి అలవాటుగా మారిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. గత పదమూడేళ్లుగా ఇదే ధోరణి కొనసాగుతోందని, ప్రస్తుతం బంగ్లాదేశ్ అంశాన్ని కూడా అదే విధంగా ప్రస్తావిస్తున్నారని ఆరోపించారు.శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ వృత్తి నిపుణుల విభాగం అధ్యక్షుడు మధు యాష్కీలతో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో దేశంలోని ఏ వర్గానికీ న్యాయం జరగలేదని ఆయన విమర్శించారు. దేశభక్తి గురించి మాట్లాడే బీజేపీ నాయకులు భారత భూభాగంలోకి చైనా చొచ్చుకొచ్చినప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.**ఎన్నికల సంఘంపై విమర్శలు** ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్‌కుమార్ నియామకం కోసం కేంద్ర ప్రభుత్వం నియామక వ్యవస్థలో మార్పులు చేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగ వ్యవస్థలను బలహీనపరుస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకుని మైనారిటీలు, గిరిజనులు, లౌకికవాదుల ఓట్లను తొలగిస్తోందని విమర్శించారు.తెలంగాణలోనే 27 శాతం ఓట్లు తొలగించారని ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాల్లో మూడు నెలల వ్యవధిలో గణనీయమైన మార్పు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.

బంగ్లాదేశ్ రిసార్టులో ఘోర అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణాలు కోల్పోగా, మరో తొమ్మిది మంది గాయపడ్డారు. మరికొందరి ఆచూకీ తెలియకపోవడంతో ఆందోళన నెలకొంది.మంటలు వేగంగా వ్యాపించడంతో మూడు అంతస్తుల కలప భవనం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ సుమారు 30 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొందరు ప్రాణాలతో బయటపడగా, మిగతావారి పరిస్థితిపై స్పష్టత రావాల్సి ఉంది.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను గుర్తించేందుకు అవసరమైన నమూనాలను సేకరించనున్నట్లు అధికారులు వెల్లడించారు.అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. వంటగదిలో మంటలు చెలరేగడం లేదా విద్యుత్ లోపం కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నప్పటికీ, దర్యాప్తు పూర్తయ్యే వరకు నిర్ధారణకు రాలేమని అధికారులు తెలిపారు.

విద్యార్థినులపై పోలీసుల దౌర్జన్యం సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

భయభ్రాంతులకు గురిచేసి, వారు మరోసారి ప్రశ్నించకుండా చేయడమే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.విద్యార్థులతో మాట్లాడిన సందర్భంగా వారు వెల్లడించిన విషయాలను రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పంచుకున్నారు. పోలీసుల దాడుల్లో తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, దుస్తులు లాగడం, శరీరంలోని వ్యక్తిగత భాగాలను తాకడం వంటి చర్యలకు పాల్పడ్డారని బాధిత విద్యార్థినులు తనకు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రాహుల్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ఉద్దేశించి విమర్శలు చేశారు. యువత, మహిళలపై పోలీసుల హింస ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు.ఈ ఘటనపై సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. అయితే, విద్యార్థినులు చేసిన ఆరోపణలపై అధికారికంగా వెలువడే వివరాలు, దర్యాప్తు ఫలితాలు కీలకం కానున్నాయి.

ప్రకృతి ఆరాధనే బతుకమ్మ

(మొదటి పేజీ తరువాయి)

చాటిచెప్పే ఈ పండుగ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. పూలతో బతుకమ్మను అలంకరించి, పాటలు పాడుతూ సంప్రదాయబద్ధంగా జరుపుకునే ఈ వేడుకలు మన సంస్కృతీ వైభవాన్ని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

సీజేపీ నేత అభిజీత్ దీప్కేకు బెయిల్

- ఏడాది పాటు శాంతిభద్రతలకు భంగం కలిగించరాదని షరతు
- నిరసన ప్రదర్శనకు వెళ్తుండగా నిర్బంధం.. నేహా బోరా కూడా విడుదల

న్యూఢిల్లీ,అక్టోబర్ 17 : కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు ఢిల్లీలోని ప్రత్యేక కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ శనివారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో నిర్వహించిన 'లెహ్రా దో తిరంగా' నిరసన ప్రదర్శనలో పాల్గొనేందుకు వెళుతుండగా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.ముందస్తు చర్యల్లో భాగంగా దీప్కేపై కేసు నమోదు చేసి, మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఏడాది పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడబోనని హామీ ఇస్తూ పూచీకత్తు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి నిర్బంధం అవసరం లేదని పేర్కొంటూ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.ఇదే నిరసన ప్రదర్శనలో పాల్గొన్న అఖిల భారత విద్యార్థి సంఘం అధ్యక్షురాలు నేహా బోరాను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శనివారం ఉదయం ఆర్‌కే పురం పోలీస్‌స్టేషన్ నుంచి ఆమెను విడుదల చేశారు.

గోదావరికావేరి అనుసంధానం ముసుగులో మరో కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. దీనివల్ల తెలంగాణకు దక్కాల్సిన గోదావరి జలాల వాటాపై ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.గోదావరికావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టుపై నవంబర్ 3న ఢిల్లీలో జాతీయ జల అభివృద్ధి సంస్థ సమావేశం జరగనున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని హరీశ్‌రావు కోరారు. రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలగకుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణకు రావాల్సిన గోదావరి జలాల వాటాపై స్పష్టత వచ్చిన తర్వాతే నదుల అనుసంధాన ప్రాజెక్టుపై ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. రాష్ట్ర సాగునీటి ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరారు.**గోదావరి జలాల వాటాపై స్పష్టత అవసరం** తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నీటి వాటాను పరిరక్షిం చేందుకు ప్రభుత్వం కృషి చేయాలని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నదుల అనుసంధాన ప్రతిపాదనలను పరిశీలించాలని సూచించారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

- సమగ్ర భూ సర్వేపై మంత్రి పొంగులేటి సమీక్ష
- భూ యజమానులకు ముందస్తు నోటీసులు ఇవ్వాలి.. పారదర్శకంగా సర్వే చేపట్టాలి



హైదరాబాద్,అక్టోబర్ 17 : తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వేపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భూ సర్వేలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, సర్వే ప్రారంభించే ముందు భూ యజమానులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో భూ సర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తొలి దశలో ఇప్పటికే 2,720 గ్రామాల్లో సర్వే పూర్తయిందని, వచ్చే నెలాఖరులోగా మొదటి దశను పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ప్రతి భూకమతానికి కచ్చితమైన సరిహద్దులు నిర్ణయించి, ప్రతి సర్వే నంబరుకు ప్రత్యేక భూదార్ గుర్తింపు సంఖ్య కేటాయించనున్నట్లు చెప్పారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూములను కొలిచి, వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరచడంతో పాటు భూభారతి అంతర్జాల వేదికలో నమోదు చేస్తామని తెలిపారు. సర్వేకు సంబంధించి భూ యజమానులకు అభ్యంతరాలు ఉంటే స్వీకరించి పరిశీలిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములు, గ్రామకంఠాల సరిహద్దుల విషయంలో స్పష్టత ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఎంపీ వద్దిరాజు కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ ఇష్టదైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17 : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. కలియుగ ఇష్ట దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్న సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని తదితర కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర భక్తిప్రపత్తులతో స్వామి వారికి తలనీలాలు సమర్పించి తన మొక్కు చెల్లించుకున్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు తన కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు వేద పండితులు సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఆశీర్వచనాలు పలికారు. ఎంపీ రవిచంద్రతో పాటు కుటుంబ సభ్యులు వద్దిరాజు ధీరజ్, వద్దిరాజు ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్, జంగిలి రీశ్వన్త్ రెడ్డి, గంగుల సనవ్, గంగుల సౌరవ్‌లు శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలి, నిండూనూరేళ్లు వర్థిల్లాలి: ఎంపీ వద్దిరాజు

తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసి కరువు కాటకాలు నశించాలని, రాష్ట్రం, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కలియుగ ఇష్ట దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు తిరిగి ముఖ్యమంత్రి కావాలని, ఆయురారోగ్యాలతో నిండూనూరేళ్లు వర్థిల్లాలని స్వామి వారిని ఎంపీ రవిచంద్ర ప్రార్థించారు.

ఎంపీ వద్దిరాజు రాయదుర్గం మున్నూరుకాపు సంఘం నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17 : హైదరాబాద్ రాయదుర్గం మున్నూరుకాపు సంఘం ట్రస్ట్ కొత్తగా కట్టిన భవన సముదాయం ప్రారంభోత్సం ఉదయం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నూతన పటేల్ భవన సముదాయం ప్రారంభోత్సం సందర్భంగా ఎంపీ రవిచంద్ర జ్యోతి ప్రజ్వలన గావించి, వేద పండితులు నిర్వహించిన గణపతి హోమం, శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం, పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దేవీ నవరాత్రోత్సవాలు, విజయదశమి సందర్భంగా ఎంపీ రవిచంద్ర ట్రస్ట్ సభ్యులు, సంఘం కార్యవర్గం, బంధువులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవన నిర్మాణానికి చేయూత నందించి, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ వద్దిరాజును శేరిలింగంపల్లి మునిసిపల్ మాజీ ఛైర్మన్, సంఘం ప్రముఖులు నర్సింగరావు ఆధ్వర్యంలో సభ్యులు శాలువాలతో సత్కరించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ప్రముఖులు నాగం ఇందిర, నాగం స్వామి, రౌతు కనకయ్య, గాలి అనిల్ కుమార్, మరికల్ పోత సుధీర్ కుమార్, తూడి ప్రవీణ్, కొమిరిశెట్టి సాయిబాబా, సల్లా శ్రీనివాసరావు, బీరం శ్రీనివాస్, సల్లా కృష్ణ, రేగుల రాజు, పెంటా సంపత్, రేగుల రవి, టీ. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల కల సాకారం.. రూ.2.10 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం!

- **రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం**
- **రంగారెడ్డి గూడెంలో సబ్‌స్టేషన్, మహిళా సమాఖ్య భవనం ప్రారంభం.. లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

కొండమల్లేపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి, పీఏ పల్లి: రైతులకు విద్యుత్ సమస్యలు లేకుండా వ్యవసాయానికి మెరుగైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు అన్నారు. శనివారం పీఏ పల్లి మండలం మేడారం గ్రామ పరిధిలోని రంగారెడ్డి గూడెంలో రూ. 2.10 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. అలాగే పీఏ పల్లి మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రంగారెడ్డి గూడెం ప్రాంతంలో

విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలన్నది స్థానిక ప్రజలు, రైతుల పదేళ్ల కల అని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కల సాకారమైందని పేర్కొన్నారు. నూతన సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో పరిసర ప్రాంతాల రైతులకు విద్యుత్ సరఫరా మెరుగుపడటంతో పాటు, లో-వోల్టేజీ, అధిక లోడ్ వంటి సమస్యలు తగ్గేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు విద్యుత్ సమస్యల కారణంగా పంట నష్టపోయే పరిస్థితి రాకూడదని, సబ్‌స్టేషన్ పరిధిలోని రైతుల పంట పొలాల్లో ఒక్క గుంట భూమి కూడా విద్యుత్ సమస్యలతో ఎండిపోకుండా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అనంతరం మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. మహిళా సంఘాలకు సమావేశాలు నిర్వహించుకోవడానికి, సంఘ కార్యకలాపాలపై చర్చించుకోవడానికి, పొదుపు, రుణాలు, స్వయం ఉపాధి వంటి అంశాలపై ప్రణాళికలు రూపొందించుకోవడానికి ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగుతూ ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పీఏ పల్లి మండలానికి చెందిన కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని, లబ్ధిదారులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగు పరచడం, రైతులకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడటం, మహిళా సంఘాలకు అవసరమైన వసతులు కల్పించడం, పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలవడం ప్రభుత్వ ప్రాధాన్యతలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నెర్మటి సతీష్ రెడ్డి, ఏవీ రెడ్డి, సత్యం రెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి, ఎలూగూరి జయమ్మ, భాస్కర్ రెడ్డి, గొంగడాల వెంకటయ్య, రాగం అంజయ్య, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మావిళ్ల లక్ష్మీనారాయణ యాదవ్, ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, మద్దిమడుగు రామస్వామి, కొర్ర రాంసింగ్, మండల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలను అడ్డుకోలేరు.. ఫ్లెక్సీలు చించితే మా సంకల్పం ఆగదు!

ఆత్మకూర్, యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 17 (భవిష్యత్ ప్రజాపాలన): ఆత్మకూర్ మండలంలో మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఛైర్మన్ మబ్బు మహేష్ ఏర్పాటు చేసిన దసరా-దీపావళి శుభాకాంక్షల ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు చించివేయడంపై ఫౌండేషన్ వర్గాలు ఆవేదన వ్యక్తం చేశాయి. 'మానవ సేవే మాధవ సేవ' అనే నినాదంతో ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా మబ్బు మహేష్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, నిరుపేద కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే ఆర్థిక సాయం అందిస్తూ, ఆయా కుటుంబాలకు పెద్దకొడుకులా భరోసా కల్పిస్తున్నారు. సమాజంలో చైతన్యం నింపేందుకు మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు సైతం తన వంతు కృషి చేస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న ఫౌండేషన్ ఫ్లెక్సీని చించివేయడం బాధాకరమని ఫౌండేషన్ వర్గాలు పేర్కొన్నాయి. ఫ్లెక్సీలు చించివేసినంత మాత్రాన ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పాన్ని దెబ్బతీయలేరని, ఫౌండేషన్ సేవా ప్రస్థానాన్ని ఆపలేరని స్పష్టం చేశాయి. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకొచ్చే వారిని ప్రోత్సహించాల్సింది పోయి, వారి ప్రయత్నాలకు అడ్డంకులు సృష్టించడం సమంజసం కాదని హితవు పలికాయి. ఎన్ని అవరోధాలు ఎదురైనా పేదలకు అండగా నిలిచే కార్యక్రమాలను మరింత పట్టుదలతో కొనసాగిస్తామని తెలిపాయి. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ద్వేషభావాలను విడనాడి సమాజహితం కోసం

కలిసికట్టుగా పనిచేయాలని ఫౌండేషన్ కోరింది. సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది. ఫ్లెక్సీ చించివేత ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా ముందుకు సాగుతామని ఫౌండేషన్ వర్గాలు స్పష్టం చేశాయి. ఎలాంటి అవరోధాలు ఎదురైనా పేదల సంక్షేమం కోసం తమ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించాయి.

వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి ఏకాభిప్రాయ నిర్ణయం

- **వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి ఏకాభిప్రాయ నిర్ణయం**

జై స్వరాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కేఎస్ఆర్ గౌడ

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17 : వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జై స్వరాజ్ పార్టీ తరఫున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ రాజయోగి కాసాని శ్రీనివాసరావు గౌడ (కేఎస్ఆర్ గౌడ) పోటీ చేయాలని పార్టీ ఏకాభిప్రాయంతో నిర్ణయించింది. విద్యావంతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలి వేదికగా బలంగా వినిపించడంతో పాటు, రాజకీయాల్లో కొత్త ఆలోచనలకు, కొత్త నాయకత్వానికి నాంది పలకాల్సిన అవసరం ఉందని పార్టీ భావించింది. అందులో భాగంగానే కేఎస్ఆర్ గౌడ అభ్యర్థిత్వాన్ని పార్టీ నాయకత్వం ఏకగ్రీవంగా ఆమోదించి ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేయనుంది

"విద్య- ఉద్యోగం- ఉపాధి ప్రతి గ్రాడ్యుయేట్ హక్కు"

జర్నలిస్టుగా సుదీర్ఘకాలం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన కేఎస్ఆర్ గౌడ, తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రజా ఉద్యమాలతో మమేకమై, జర్నలిస్టుల హక్కులు సామాన్య ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడారని పార్టీ పేర్కొంది. ప్రజా సమస్యలను దగ్గరగా చూసిన అనుభవంతోనే రాజకీయాల్లోకి వచ్చిన ఆయన, జై స్వరాజ్ పార్టీ ద్వారా గ్రామ స్వరాజ్యం, ప్రజలకు అధికారం, సామాజిక--ఆర్థిక సమానత్వం లక్ష్యాలుగా ముందుకు సాగుతున్నారని పార్టీ తెలిపింది.

గ్రాడ్యుయేట్ల భవిష్యత్తుకు ప్రత్యేక రోడ్‌మ్యాప్

ఎమ్మెల్సీగా అవకాశం లభిస్తే వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ల కోసం ప్రత్యేక "విద్య-ఉద్యోగం-ఉపాధి భవిష్యత్ రోడ్‌మ్యాప్" రూపొందించేందుకు కృషి చేస్తామని కేఎస్ఆర్ గౌడ తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి తదుపరి దశలో ఏ అవకాశాలు ఉన్నాయి, ఏ నైపుణ్యాలు అవసరం, ఉద్యోగం లేదా స్వయం ఉపాధి కోసం ఎలాంటి మార్గాలు అందుబాటులో ఉన్నాయి అనే అంశాలపై సమగ్ర విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ప్రైవేట్ రంగంలో స్థానిక యువతకు అవకాశాలు, స్కిల్ డెవలప్‌మెంట్, స్టార్టప్‌లు, స్వయం ఉపాధి, మహిళా గ్రాడ్యుయేట్లకు అవకాశాలు వంటి అంశాలను ఎమ్మెల్సీ వేదికగా ప్రాధాన్యంగా తీసుకెళ్తామని చెప్పారు.

రాజకీయ పరివర్తనకు గ్రాడ్యుయేట్ల ఓటు

ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు కేవలం ఒక అభ్యర్థిని ఎన్నుకునే ఎన్నికలు కాదని, రాజకీయాల్లో మార్పు కోరుకునే విద్యావంతుల తీర్పుకు ప్రతీకగా నిలవాలని జై స్వరాజ్ పార్టీ పిలుపునిచ్చింది. డబ్బు, ప్రలోభాలు, సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా విధానాలు, ప్రజా సమస్యలు, జవాబుదారీతనం ఆధారంగా ఎన్నికల రాజకీయాలను ముందుకు తీసుకెళ్లాలని పార్టీ స్పష్టం చేసింది.

"విద్యావంతుల ఓటు మార్పుకు నాంది కావాలి.

గ్రాడ్యుయేట్ల గొంతు శాసనమండలిలో వినిపించాలి." అని పార్టీ నాయకత్వం పేర్కొంది. వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్లు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మేధావులు, యువతతో విస్తృతంగా సంప్రదింపులు జరిపి ఎన్నికల ప్రచారాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దుతామని జై స్వరాజ్ పార్టీ ప్రకటించింది. కేఎస్ఆర్ గౌడ అభ్యర్థిత్వంతో ఈ ఎన్నికల్లో కొత్త రాజకీయ చర్చకు, రాజకీయ పరివర్తనకు నాంది పలుకుతామని పార్టీ నాయకత్వం విశ్వాసం వ్యక్తం చేసింది.

రాష్ట్ర కమిటీ
జై స్వరాజ్ పార్టీ

పాలెం వెంకన్న ఆలయంలో వైభవంగా అమ్మ వారి పూజలు

- **లక్ష్మీ అవతారంలో అమ్మవారు**

బిజినపల్లి: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :మండలం పాలెం గ్రామంలో గల అలర్మేల్ మంగ సమేత శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో దుర్గా పూజలు ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు, శ్రీ పద్మావతి మాతృమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు . శనివారం అమ్మవారిని శ్రీ లక్ష్మీ దేవిగ అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. మాజి ఎంపిపి. శ్రీనివాస్ గౌడ్, సుమలత దంపతులు, రామ్మోహన్ రెడ్డి, మంజుల దంపతులు, సోమశిల శారద, ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. పూజారి జయంత్ ఆధ్వర్యంలో వీరికి ఆశీర్వాదాలు అందచేశారు. సాయంత్రం కుంకుమార్చన,

అనంతరం లక్ష దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు జి. వెంకటేష్, వినయ్ కుమార్, సన్నీ, నాగిరెడ్డి, తేజ, శశాంక్, నితీష్, జశ్వంత్, వినయ్, శ్రీను, పూసల మోహన్, సాయి గౌడ్ మరియు పద్మావతి మాతృమండలి సభ్యులు రాజేశ్వరి, యాదమ్మ శారద, అరుణ, మంజుల, పుష్పలత, రాజేశ్వరి, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో -: 1. లక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు.
2. పూజలో పాల్గొన్న మాజీ ఎంపిపి శ్రీనివాస్ గౌడ్ దంపతులు.
3. కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు.

వెలిమెలలో పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకలు

- **మాజీ కౌన్సిలర్లు పట్లోళ్ల రవీందర్ రెడ్డి, ఒగ్గు సుచరిత కొమరయ్య ఆధ్వర్యంలో దుస్తులు, నగదు పంపిణీ**

పటాన్‌చెరు: సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముత్తంగి డివిజన్ వెలిమెల గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకుని మాజీ కౌన్సిలర్లు పట్లోళ్ల రవీందర్ రెడ్డి, ఒగ్గు సుచరిత కొమరయ్య ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, నగదును పంపిణీ చేసి పండుగ కానుకలు అందజేశారు. గ్రామ పరిశుభ్రతతో పాటు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సేవలను గుర్తించి, పండుగ వేళ వారికి కానుకలు అందించడం అభినందనీయమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సామాజిక బాధ్యతకు, కార్మికుల పట్ల గౌరవానికి నిదర్శనంగా నిలిచింది.

శంకర్‌పల్లిలో పారిశుద్ధ్య కార్మికులకు కిట్ల పంపిణీ

- **కార్మికులకు దుస్తులు, శానిటేషన్ కిట్లు అందజేత ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ**
- **కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది**

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి। అక్టోబర్ 17। చేవెళ్ల నియోజకవర్గం : రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, శానిటేషన్ కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ కలిసి కార్మికులకు వాటిని అందజేశారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషించే కార్మికులకు అవసరమైన సామగ్రిని అందించే కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దేవి నవరాత్రి ఉత్సవాలు కార్యక్రమంలో పాల్గొనీ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన BRS పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ గారు

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య : దేవరకొండ టౌన్ హనుమాన్ నగర్ లో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన BRS-దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ గారు.. అనంతరం BRS దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ గారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం BRS దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ గారినీ శాలువా మెమంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చందంపేట మండలం మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య,ముత్యాల రవి, ముత్యాల చంద్ర శేఖర్, మల్లేష్, సన్నీ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు నివాసం విచ్చేసిన
సినీ హీరో విజయ్ దేవరకొండ ప్రముఖ హీరోయిన్ రష్మిక మందన దంపతులు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాప్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17: దసరా పండుగ తెలంగాణలో జరుపుకుంటున్న రష్మిక కి ప్రత్యేక బతుకమ్మ చీర దసరా కానుక అందజేసిన డిప్యూటీ సీఎం దంపతులు.

కుమ్రం భీమ్ 86వ వర్ధంతికి
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆహ్వానం

- **జోడేఘాట్‌లో ఈ నెల 26న వర్ధంతి కార్యక్రమం**

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాప్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17 :

గిరిజనుల హక్కుల కోసం పోరాడి అమరుడైన ఆదివాసీ వీరుడు కుమ్రం భీమ్ 86వ వర్ధంతి కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను నిర్వాహకులు ఆహ్వానించారు. కుమ్రం భీమ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఈ నెల 26న కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కెరిమేరి మండలం జోడేఘాట్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు శనివారం రాత్రి ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కుమ్రం భీమ్ మనవడు, ఉత్సవ కమిటీ శాశ్వత అధ్యక్షుడు కుమ్రం సోనేరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ పెందుర్తి రాజేశ్వర్, కన్వీనర్ కోట్నాక జంగు, కో-కన్వీనర్ మాడ వీరనాథ్, వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ తదితరులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- **త్యాగాల కుటుంబానికి ఎమ్మెల్సీ టికెట్ కేటాయించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి కృతజ్ఞతలు**
- **ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించే బాధ్యత కాంగ్రెస్ శ్రేణులదే..**
- **నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి దేవరకొండ: ఉమ్మడి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు పిలుపునిచ్చారు. దేవరకొండ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ సాధించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహకంలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు విడివిడిగా నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గారు మాట్లాడుతూ.. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు నల్లగొండ జిల్లాతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడని పేర్కొన్నారు. ప్రజాసేవకు, కాంగ్రెస్ పార్టీకి అంకితమైన త్యాగాల కుటుంబానికి చెందిన రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్వోత్తం రెడ్డి గారి విజయాన్ని ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త తమ వ్యక్తిగత బాధ్యతగా భావించి పనిచేయాలని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తం రెడ్డి గారే అయినప్పటికీ, ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త తానే అభ్యర్థిననే భావనతో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే బాలు నాయక్ గారు స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, పట్టభద్రులు, కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్లు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఒక్క పట్టభద్రుడి ఓటును కూడా నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతి ఓటు పార్టీ విజయానికి కీలకమని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటాన్ని ఎమ్మెల్యే ప్రస్తావిస్తూ, పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు మరింత ఐక్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో పట్టభద్రులను కలిసి ఓటు నమోదు, ఎన్నికలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సన్నాహక సమావేశాల్లో జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, సర్పంచులు, పట్టభద్రులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

"నీ ఓటు నీ భవిష్యత్తు... నీ నిర్ణయం సమాజ భవిష్యత్తు!"

- **భవానీ మాలలో ఉన్న డా.చిలకల శ్రీనివాస్ యాదవ్ పిలుపు**
- **ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలి- నిరుద్యోగ రహిత, సాంకేతిక ప్రగతితో కూడిన సమాజ నిర్మాణానికి ముందడుగు వేయాలి**

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాప్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్, అక్టోబర్ 17: ఉమ్మడి ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని ప్రతి అర్హుడైన పట్టభద్రుడు తన ఓటు హక్కును గుర్తించి, ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. ఓటు అనేది కేవలం ఎన్నికల ప్రక్రియలో భాగం మాత్రమే కాదని, ప్రజల భవిష్యత్తును ప్రభావితం చేసే విలువైన ప్రజాస్వామ్య హక్కు అని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రులు తమ సమస్యలను అర్థం చేసుకునే నాయకత్వాన్ని గుర్తించి, అభివృద్ధి, పారదర్శకత, ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

నిరుద్యోగ సమస్యకు పరిష్కారం... యువతకు ఉపాధి అవకాశాలు!

డిగ్రీలు, పీజీలు పూర్తి చేసిన యువత ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితులు మారాలని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా జరగడంతో పాటు ప్రైవేటు రంగంలోనూ అర్హతకు తగిన ఉద్యోగాలు కల్పించే చర్యలు అవసరమని తెలిపారు.

ఆధునిక టెక్నికల్ విద్య ప్రతి ప్రాంతానికి చేరాలి

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా ఆధునిక సాంకేతిక విద్య అందుబాటులోకి రావాలి. కంప్యూటర్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, ఇతర ఉపాధి ఆధారిత కోర్సులకు ప్రాధాన్యత ఇవ్వాలి. చదువుతో పాటు ఉద్యోగానికి

అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించాలి.

మన జిల్లాల్లోనే సాఫ్ట్‌వేర్ కంపెనీలు రావాలి

హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లోనూ సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఐటీ కేంద్రాలు, స్టార్టప్ సంస్థలు ఏర్పాటయ్యేలా ప్రభుత్వాలు ప్రోత్సాహక చర్యలు చేపట్టాలి. స్థానిక యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం తగ్గి, సొంత ప్రాంతాల్లోనే ఉపాధి పొందే అవకాశాలు పెరగాలి.

పట్టభద్రుల అభివృద్ధికి ఆరు ముఖ్యమైన లక్ష్యాలు

ఉపాధి: ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాల విస్తరణ.

సాంకేతిక విద్య: ఆధునిక టెక్నికల్ స్కూళ్లు, నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు.

పరిశ్రమలు: ఐటీ కంపెనీలు, సాఫ్ట్‌వేర్ సంస్థలు, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం.

స్వయం ఉపాధి: యువతకు వ్యాపార శిక్షణ, రుణాలు, మార్కెటింగ్ సహకారం.

సామాజిక చైతన్యం: విద్య, ఆరోగ్యం, మహిళల భద్రత, సామాజిక న్యాయంపై అవగాహన.

జవాబుదారీతనం: ప్రజాప్రతినిధుల పనితీరు, హామీల అమలును ప్రజలు పరిశీలించడం.

ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగడం, పట్టభద్రుల సమస్యలు నిరంతరం చర్చకు రావడం అవసరమని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థలో చురుకుగా పాల్గొనాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.

మీ ఓటు అమూల్యమైనది - బాధ్యతగా వినియోగించుకోండి!

ఓటు వేయడం మన హక్కు, సరైన సమాచారంతో నిర్ణయం తీసుకోవడం మన బాధ్యత. అభ్యర్థుల ఆలోచనలు, ప్రజా సమస్యలపై అవగాహన, కార్యాచరణ, ప్రజాసేవ పట్ల నిబద్ధతను పరిశీలించి స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవాలి. ప్రతి అర్హుడైన పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అవసరమైన వివరాలను అధికారిక ఎన్నికల వనరుల ద్వారా తెలుసుకొని, నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహోద్యోగుల్లోని అర్హులైన పట్టభద్రులకు కూడా అవగాహన కల్పించాలి.

"నీ ఓటు ఒక విలువైన హక్కు... నీ ఆలోచన ఒక మార్పుకు నాంది... నీ భాగస్వామ్యం అభివృద్ధికి పునాది!"

ప్రజా సమస్యలపై స్పందించడం, పట్టభద్రుల హక్కులపై అవగాహన కల్పించడం, యువతకు మెరుగైన విద్యా--ఉపాధి అవకాశాల కోసం కృషి చేయడం నిరంతర ప్రజాసేవలో భాగమని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలి- చైతన్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వామి కావాలి!

డా. చిలకల శ్రీనివాస్ యాదవ్,
బీసీవై పార్టీ తెలంగాణ రాష్ట్ర పిఎసి సభ్యుడు,
తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్.

భక్తి పారవశ్యంతో పరవశించిన శంకర్‌పల్లి భవాని అమ్మవారు

- **నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వైభవంగా దుర్గమాత అమ్మవారి మహాపూజ**
- **భక్తులకు అన్నదానం చేసిన లచ్చగారి చెన్నారెడ్డి**

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి రంగయ్య గారి శ్రీనివాస్, శంకర్‌పల్లి, అక్టోబర్ 17 చేవెళ్ల నియోజకవర్గం : శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వీర హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన భవాని అమ్మవారి ఆలయంలో శనివారం లచ్చగారి చెన్నారెడ్డి, అరుణకుమారి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకున్న అనంతరం భక్తులకు, స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా జడ్పీ సీఈవో సుజాత, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు చంద్రమౌళి, కౌన్సిలర్లు గణేష్, ఆనంద్, మోయిన్, మధు, శ్రీకాంత్ ముదిరాజ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కేతావత్ చంద్రు మృతి బాధాకరం

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

చింతపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి : మండలం ప్రశాంతపురి తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్య నాయక్ సోదరుడు కేతావత్ చంద్రు మృతి చెందడం తీవ్ర బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.కేతావత్ చంద్రు మృతి పట్ల రవీంద్ర కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆకాంక్షించారు. కేతావత్ చంద్రు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దసరా సమ్మేళ సమితి చైర్మన్ అటువంటి మాజీ ఎమ్మెల్సీ

- **హైదరాబాద్ దసరా సమ్మెల సమితి చైర్మన్ ఎమ్మెస్ ప్రభాకర్ రావు శనివారం నాడురాంలీలా మైదానంలో పరిశీలనకి వచ్చి కార్యక్రమాలపై కమిటీ సభ్యులతో చర్చించారు**

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాప్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17 : వారు అందరికీ మోటువేస్ ఈసారి ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బతుకమ్మ బ్రాండ్ అంబాసిడర్ వారి కార్యక్రమానికి విచ్చేస్తున్నారు బతుకమ్మ పాల్గొనిదాండియా 18 తేదీ నాడు అందరు కూడా ఇలా పాటిస్పేట్ చేసి ఏర్పాటు చేశారు అదేవిధంగా 20వ తారీకు రావణ దహన కార్యక్రమం ఉంటది ఈ కార్యక్రమాన్ని ఇంకా ఘనంగా జరుపుకోవాలని అందరినీ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గతంలో దసరా దసరా సమ్మేళన సమితి జనరల్ సెక్రటరీగా ఉన్నటు వంటి బి మనోహర్ బాబు మరణం వల్ల కమిటీ సభ్యులు అందరూ చింతిస్తున్నాము ఆయనకు ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవునితో ప్రార్థిస్తున్నాము ఈ దసరా సమ్మేలానికి ప్రెసిడెంట్ కోదూరి శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్రం శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ గాలి నాగేష్. మహమ్మద్ టిఆర్ఎస్ నాయకులు అయ్యగారు ట్రెజరర్. దాసరి ప్రసాద్. జాయింట్ సెక్రెటరీ. అడ్వైజర్ సురేందర్ యాదవ్. కే నాగేశ్వరరావు జి సంతోష్ కుమార్. పునీత్ కుమార్. జీతు. సాయి కుమార్ యొక్క సమావేశానికి దసరా కమిటీ సభ్యులు మరియు సయ్యద్ ఫసి హుస్సేన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాల్గొనడం జరిగింది.

మన నాగారం గ్రామ ప్రజలకు ముఖ్య గమనిక

మన నాగారం గ్రామంలో18-10-2026 ఆదివారంరోజున సద్దుల బతుకమ్మ 20-10-2026 మంగళవారం రోజున విజయదశమి పండుగను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.. అందుకు అనుగుణంగా గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున మన గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా పండగను జరుపుకొని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా గుజ్జ సత్యంకు అవకాశం కల్పించాలి

- **బీసీ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం.**
- **బీసీ ఉద్యమం, చేనేత కార్మికుల సంక్షేమానికి ఆయన సేవలు గుర్తించాలి.**

ఖైరతాబాద్, అక్టోబర్ 17 (భవిష్యత్ ప్రజాపాలన): బీసీ ఉద్యమ నాయకుడు, చేనేత కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యంకు తెలంగాణ శాసనమండలిలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన బీసీ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. బీసీల హక్కుల సాధన, చేనేత కార్మికుల సంక్షేమం, విద్యా, వైద్య, కార్మిక, సామాజిక రంగాల్లో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులకు రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వకుండా, సమాజానికి విశేష సేవలందించిన వారికి అవకాశం కల్పించాలని సూచించారు. బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, కులగణనలో తగిన గుర్తింపు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల పరిష్కారం, ప్రత్యేక సంక్షేమ నిధులు, బీసీ సబ్‌ప్లాన్ సాధన కోసం గుజ్జ సత్యం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన గుజ్జ సత్యం చేనేత కుటుంబ నేపథ్యం నుంచి వచ్చారని, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక, మార్కెటింగ్ సమస్యలపై ప్రత్యక్ష అవగాహన కలిగి ఉన్నారని తెలిపారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు పెంచడం, కార్మికుల ఆర్థికాభివృద్ధి, సంప్రదాయ వృత్తి పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. విద్యారంగంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, సత్యం టెక్నో స్కూల్, అక్షర ది స్కూల్ ఛైర్మన్, కరస్పాండెంట్‌గా ఆయన సేవలందిస్తున్నారని వివరించారు. సత్యం ఆయుష్ హాస్పిటల్స్ ద్వారా వైద్యరంగంలో, సత్యతెలంగాణ పత్రిక చీఫ్ ఎడిటర్, మేనేజింగ్ డైరెక్టర్‌గా మీడియా రంగంలో సేవలందిస్తున్నారని తెలిపారు. గతంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన అనుభవం కార్మికుల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని అభిప్రాయ పడ్డారు. బీసీలు కేవలం ఓటర్లుగా మిగిలి పోకుండా చట్టసభల్లో విధాన నిర్ణయాల్లో భాగస్వాములు కావాలంటే సామాజిక ఉద్యమాల్లో చురుకుగా పనిచేస్తున్న నాయకులకు అవకాశాలు కల్పించాలని వక్తలు పేర్కొన్నారు. గుజ్జ సత్యంకు ఎమ్మెల్సీ పదవి కల్పించడం వ్యక్తిగత ప్రయోజనం కాదని, బీసీ ఉద్యమానికి, చేనేత సమాజానికి, సామాజిక సేవకు గుర్తింపు ఇవ్వడమేనని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం వర్తించే అర్హతలు, నిబంధనలకు అనుగుణంగా ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి.హెచ్. హనుమంతరావు, రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు వీజీఆర్ నారగోని, ఏఐసీసీ బీసీ ఇన్‌చార్జి కత్తి వెంకటస్వామి, మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్‌రావు, బీజేపీ రాష్ట్ర కన్వీనర్ కర్నాటి ధనంజయ, జాతీయ బీసీ సంఘం మహిళా విభాగం జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్, బీసీ సమన్వయ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ రఘురాం నేత, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు రాములు యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణ భారత ఇన్‌చార్జి సూర్యనారాయణ, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు పందరి నాథ్‌తో పాటు వెంకన్న, అశోక్, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు, 17వ తేదీ ఉదయం 11 గంటల నుండి హైదరాబాద్ శిల్పకళా వేదికలో
బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ అవార్డ్స్-2026 వేడుకలు జరుగుతాయి

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17: శిల్పకళా వేదికలో జరిగే ఈ కార్యక్రమంలో 5 కేటగిరీల్లో ఎంపిక అయిన 35 మంది యంగ్ ఫిల్మ్ మేకర్స్‌కు అవార్డులు ముఖ్య అతిథులు అందజేస్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐ.టి.ఈ.సి., పరిశ్రమలు, వాణిజ్య, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ప్రజా ప్రతినిధులు, సినిమా రంగ ప్రముఖులు, తదితరులు హాజరవుతారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2వ యంగ్ ఇండియా ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్ ఛాలెంజ్-2026 లో భాగంగా 5 కేటగిరీల పోటీలలో పాల్గొనేందుకు 2,670

మంది ఔత్సాహికులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఎంట్రీల పరిశీలన, అవార్డులకు ఎంపికకు ప్రతి కేటగిరికి ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. 1)ఫిల్మ్స్, 2)సాంగ్స్, 3)ఫోక్ సాంగ్స్, 4)ఇన్ఫ్లుయెన్సర్స్ కేటగిరీల్లో ప్రతి కేటగిరీలో మొదటి బహుమతిగా రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ.2 లక్షలు, తృతీయ బహుమతిగా రూ.1 లక్ష చొప్పున అందజేస్తారు మరియు ఈ 4 కేటగిరీలో ప్రతి కేటగిరీలో 5 కన్సోలేషన్ బహుమతుల కింద ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున ఇస్తారు. అలాగే 5 వ కేటగిరీ ఆర్టికల్స్ కేటగిరీ అవార్డ్స్ కింద ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద రూ.3 లక్షలు, రూ. 2 లక్షలు, రూ 1 లక్ష చొప్పున అందజేస్తారు.

బీజేపీ ఎస్ఆర్ నగర్ డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా నాంపల్లి నిరంజన్

- **పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు కృషి చేయాలి**

నూతన అధ్యక్షుడికి పార్టీ నాయకుల అభినందనలు

ఖైరతాబాద్, అక్టోబర్ 17 (భవిష్యత్ ప్రజాపాలన): భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎస్ఆర్ నగర్ డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా నాంపల్లి నిరంజన్ నియమితులైన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తనవంతు పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్, దిశ కమిటీ సభ్యుడు శ్యామ్ సుందర్ గౌడ్, సికింద్రాబాద్ మహిళా మోర్చా అధ్యక్షురాలు కేతినేని సరళ, డివిజన్ అధ్యక్షురాలు రజితా రెడ్డి తదితరులు నాంపల్లి నిరంజన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ మోర్చా ద్వారా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజలకు చేరవేయడంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీకి మరింత గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. నాంపల్లి నిరంజన్ తన నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని తెలిపారు.

గవర్నర్ కోటా నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా జాతీయ బిసి ఉపాధ్యక్షులు
స్టేట్ కోఆర్డినేటర్ బిసి జాక్ గుజ్జు సత్యనారాయణను గెలిపించాలని డిమాండ్ చేశారు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17 : శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ పద్మశాలి వర్గాన్ని చెందిన గుజ్జ సత్యనారాయణ ను గెలిపించాలని కోరారుసత్యనారాయణ జీవిత చరిత్ర గురించి ఆయన వివరించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల బహిరంగ సభలో బీసీలకు టికెట్ ఇస్తానని హామీ ఇచ్చినందున గవర్నర్ కోట నుంచి ఎమ్మెల్సీ గెలిపించాలని ఆయన కోరారు ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జ సత్యనారాయణ మాట్లాడుతూ బీసీ వర్గానికి చెందిన అన్ని రకాల ప్రజలు తనను ఆదరిస్తున్నందుకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు తన ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే బీసీల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు బీసీల కోసం జాతీయస్థాయిలో ఉపాధ్యక్షులుగా పదవి నిర్వహించడం జరిగిందని, ఆర్ కృష్ణయ్య తో కలిసి అనేక ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందని ఆయన వివరించారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజార్ తో గెలిపించాలని ఆయన కోరారు.

ఎంపీ వద్దిరాజు కుటుంబ సభ్యులతో కలిసి అరుణాచలం సందర్శన

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17 : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి తమిళనాడులోని సుప్రసిద్ధ అరుణాచలం ఆలయాన్ని సందర్శించారు. ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని తదితర కుటుంబ సభ్యులతో కలిసి శనివారం సాయంత్రం అరుణాచలేశ్వర (పరమశివుడు) స్వామి వారిని దర్శించుకుని తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త,వేద పండితులు ఎంపీ రవిచంద్ర, ఆయన కుటుంబ సభ్యులకు సాదర స్వాగతం పలికి, స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను బహుకరించారు. ఎంపీ రవిచంద్ర వెంట ఆయన కుటుంబ సభ్యులు వద్దిరాజు ధీరజ్, వద్దిరాజు ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్,జంగిలి రిత్విన్ రెడ్డి, గంగుల సనవ్, గంగుల సౌరవ్‌లు అరుణాచలేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వేద పండితులు

ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించారు.

కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని, ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు వర్ధిల్లాలి: ఎంపీ వద్దిరాజు

తెలంగాణలో వానలు విస్తారంగా కురిసి దుర్భిక్షం మటుమాయం కావాలంటూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అరుణాచలేశ్వర స్వామి వారిని ప్రార్థించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ దుందుభి మోగించి మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు వర్ధిల్లేవిధంగా దీవెనలు అందించాలని కోరుతూ పరమశివుడిని ఎంపీ రవిచంద్ర వేడుకున్నారు.

బతుకమ్మ వారసత్వాన్ని భావితరాలకు అందించాలి-మంత్రి సీతక్క పిలుపు

- **హైదరాబాద్ ప్రెస్ క్లబ్ బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క**

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17 : పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప ఆస్తి, పండుగలు, సంప్రదాయాలు, ఆచారాలు సాంస్కృతిక విలువలు వంటి బతుకమ్మ పండుగను భావితరాలకు అందించాలని పంచాయతీరాజ్ , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆవరణలో శుక్రవారం నాడు నిర్వహించిన బతకమ్మ పండుగ సంబరాలకు మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై మహిళలతో బతుకమ్మ ఆడారు. తెలంగాణలో ఆడపడుచు ఇంటికి వచ్చిన సందర్భంగా ఇంటిల్లిపాది కాకుండా ఊరంతా తీరొక్క పూలతో బతుకమ్మలు చేసి ఆటపాటలతో సంప్రదాయాన్ని చాటుకుంటారని మంత్రి గుర్తు చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కు వరుసగా రెండవసారి తాను బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం సంతోషమని సీతక్క అన్నారు. మన పూర్వీకులు అందించిన ఈ బతుకమ్మ పండుగ సంబరాలను మరింత సంప్రదాయంగా జరుపుకోవాలని ఆమె తెలంగాణ ఆడపడుచులకు పిలుపునిచ్చారు. బతుకమ్మ వంటి సంప్రదాయ వారసత్వాన్ని ముందు తరాలకు అందించాలన్న సీతక్క ఈ సందర్భంగా బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. విజయకుమార్ రెడ్డి, రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు అత్తలూరి అరుణ, ఏ .రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధెల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఉమాదేవి, రాజేశ్వరి కళ్యాణం, మర్యాద రమాదేవి, రచన ముదుంబై, ఎన్. శ్రీనివాసరెడ్డి, అశోక్ దయ్యాల,అమిత్ బట్టు సహ సీనియర్ మహిళా జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు వేడుకల్లో పాల్గొన్నారు. మహిళా జర్నలిస్టుల తో సహా సీనియర్ మహిళా సభ్యులు ఆటపాటలతో ఈ బతుకమ్మ వేడుక ఉత్సాహంగా నిర్వహించారు.

డిసెంబర్ 7 ,8, 9 తేదీల్లో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17: డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సచివాలయంలో జరిగిన సమావేశంలో సమీక్షించారు. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహాలు, ముఖ్యంగా కీలక భాగస్వాములకు ఆహ్వానాలు పంపించడం, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడటంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి, అలాగే దానికి ముందస్తు కార్యక్రమాలుగా హైదరాబాద్‌లో ఈ నెల 24న, న్యూఢిల్లీలో ఈ నెల 29న నిర్వహించనున్న కార్యక్రమాలకు ఆహ్వానాల పంపిణీ స్థితిగతులను ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ఈ రెండు కార్యక్రమాలకు సంబంధించి ఆహ్వానాలు పంపించినట్లు అధికారులు ఆయనకు వివరించారు. ఏరోస్పేస్, అంతరిక్షం, రక్షణ రంగాలకు చెందిన సంబంధిత భాగస్వాములందరినీ ఈ రెండు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆహ్వానించాలని ప్రధాన కార్యదర్శి సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ లక్ష్యాల సాధనకు దోహదపడేలా ప్రముఖ పారిశ్రామిక ప్రతినిధులు, ఆయా రంగాల నిపుణులు, ఇతర ప్రముఖ వ్యక్తులను ఆహ్వానించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. వివిధ దేశాల రాయబారులతో పాటు, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ వంటి ప్రముఖ పారిశ్రామిక సంఘాల ప్రతినిధులను, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులను కూడా ఆహ్వానించాలని అధికారులకు సూచించారు. ప్రముఖులందరూ కార్యక్రమాల్లో పాల్గొనేలా ఆహ్వానాల ప్రక్రియను పకడ్బందీగా, సమగ్రంగా చేపట్టాలని ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు తమ బాధ్యతగా భావించి, సంబంధిత భాగస్వాములతో సమన్వయం చేసుకుంటూ, ఆహ్వానితుల భాగస్వామ్యాన్ని నిర్ధారించేందుకు సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్, న్యూఢిల్లీలలో నిర్వహించనున్న ఈ కార్యక్రమాలు నిర్దేశిత లక్ష్యాలను సాధించడంతో పాటు, పారిశ్రామిక రంగ ప్రముఖులు, అంతర్జాతీయ ప్రతినిధులు, ఇతర కీలక భాగస్వాముల మధ్య ఆశించిన స్థాయిలో పరస్పర భాగస్వామ్యం, చర్చలు జరిగేలా సూక్ష్మస్థాయి ప్రణాళికలు, సమర్థవంతమైన సమన్వయం అవసరమని ఆయన పునరుద్ఘాటించారు.

బీఎన్ఆర్ కాలనీలో భక్తి శ్రద్ధలతో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు
అమ్మవారిని దర్శించుకున్న ఢిల్లీ రమేష్

- **దేవరకొండలో కొలువుదీరిన దుర్గమ్మకు ప్రత్యేక పూజలు - ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు**
- **19వ వార్డులో దుర్గామాత దర్శనం - దేవరకొండ అభివృద్ధికి ఆకాంక్ష దుర్గామాత ఆశీస్సుల కోసం బీఎన్ఆర్ కాలనీకి తరలివచ్చిన భక్తులు**

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య : దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు బీఎన్ఆర్ కాలనీలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో కొలువుదీరిన దుర్గామాతను ప్రముఖులు ఢిల్లీ రమేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దుర్గామాత యూత్ సభ్యులు, కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి, హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ రమేష్ మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, దేవరకొండ పట్టణం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని, పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ అమ్మవారి దయ ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను కాలనీ వాసులు ఐక్యతతో, భక్తి శ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. బీఎన్ఆర్ కాలనీలో ప్రతి ఏటా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారని, ఈ ఏడాది కూడా యూత్ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారని స్థానికులు తెలిపారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సన్నీ, సాయి ప్రవీణ్, లడ్డు నవీన్, టోనీ, హరీష్, మహేష్, మణిదీప్, సాయినాథ్, నిఖిల్‌తో పాటు దుర్గామాత యూత్ సభ్యులు, బీఎన్ఆర్ కాలనీ వాసులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గుండ్లపల్లిలో RTIAS జిల్లా నూతన కమిటీ ఎన్నిక

పారదర్శక పాలనకే లక్ష్యం

- **నాగర్‌కర్నూల్ జిల్లా RTIAS అధ్యక్షుడిగా కటికర్ల లింగమయ్య**
- **సమాచార హక్కు చట్టంపై ప్రజా చైతన్యం - డిండి ప్రాజెక్టులో RTIAS కమిటీ నియామకాలు నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్**

గుండ్లపల్లి (డిండి) భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద్య : సమాచార హక్కు చట్టం-2005పై ప్రజలకు అవగాహన కల్పించడం, పారదర్శక పాలనను ప్రోత్సహించడం లక్ష్యంగా రైట్‌టు ఇన్ఫర్మేషన్ యాక్టివిస్ట్ సొసైటీ (RTIAS) ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కమిటీ ఎంపిక కార్యక్రమం గుండ్లపల్లి ఐబీ గెస్ట్‌హౌస్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన RTIAS రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ నూతన కమిటీ సభ్యులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు ఉన్న హక్కులపై అవగాహన కల్పిస్తూ, చట్టపరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలని సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో RTIAS రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎం.డి. జిలానీ పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ వివరాలు:

జిల్లా అధ్యక్షులు – కటికర్ల లింగమయ్య
జిల్లా ఉపాధ్యక్షులు – దర్శ రామకృష్ణ
జిల్లా ప్రచార కార్యదర్శి – కొంపల్లి వేణుగోపాల్
అచ్చంపేట నియోజకవర్గ అధ్యక్షులు – భాషమోని సత్యనారాయణ
అచ్చంపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు – కొత్త కిరణ్ కుమార్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి – సంతోష్ నియోజకవర్గ కార్యదర్శులు – దొడ్ల పరమేష్ యాదవ్, చంద్రశేఖర్ సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ, సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

కూకట్‌పల్లి సుమిత్రా నగర్ దుర్గమ్మ ఆలయంలో

వైభవంగా శ్రీ అన్నపూర్ణా దేవి అలంకరణ

- **నవరాత్రి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**
- **అన్నదాన కార్యక్రమానికి భక్తుల సహకారం**

కూకట్‌పల్లి, సుమిత్రా నగర్: భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి శివయ్య: కూకట్‌పల్లి సుమిత్రా నగర్‌లోని శ్రీ దుర్గమ్మ దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ అమ్మవారు అన్నపూర్ణా దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తూ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. శ్రీ అన్నపూర్ణా దేవి సమస్త జీవులకు అన్నాన్ని ప్రసాదించే తల్లిగా భక్తులచే పూజలందుకుంటారు. ప్రతి ఒక్కరికీ ఆహారం అందాలనే సందేశాన్ని అన్నపూర్ణా దేవి అవతారం తెలియజేస్తుంది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

అన్నదాన కార్యక్రమానికి భక్తుల సహకారం

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం సేవాభావానికి, మానవత్వానికి ప్రతీకగా నిలిచింది. అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ఆర్థికంగా, వస్తురూపంలో సహకరించిన దాతలు, భక్తులు, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరి సహకారం అభినందనీయం. అన్నదానం మహాదానమనే భావనతో భక్తులకు భోజనం అందించేందుకు సహకరించిన దాతలకు ఆలయ నిర్వాహకులు, భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నదాన కార్యక్రమంలో సేవలందించిన ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ కార్యక్రమం సజావుగా సాగేందుకు కృషి చేశారు.

భక్తి, సేవాభావంతో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సేవాభావం, పరస్పర సహకారానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరిస్తున్న దాతలకు, భక్తులకు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సేవకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఐదో రోజుకు చేరిన NHM ఉద్యోగుల నిరవధిక సమ్మె

- **కొల్లాపూర్ ఎక్స్ రోడ్‌లో భిక్షాటన ర్యాలీతో వినూత్న నిరసన**

నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) పరిధిలో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా చీఎవీ ఉద్యోగులు కొల్లాపూర్ ఎక్స్ రోడ్‌లో భిక్షాటన ర్యాలీ నిర్వహించి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగులందరినీ షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా చీఎవీ పరిధిలోని 78 క్యాడర్లలో పనిచేస్తున్న సుమారు 17 వేల మంది ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని ఉద్యోగ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న చీఎవీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలులో చీఎవీ ఉద్యోగులు నిరంతరం సేవలందిస్తున్నారని, అయినప్పటికీ తమకు ఉద్యోగ భద్రత లేకపోవడం ఆవేదన కలిగిస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే భిక్షాటన ర్యాలీ నిర్వహించినట్లు ఉద్యోగ సంఘం నాయకులు తెలిపారు. చీఎవీ ఉద్యోగుల సమస్యలను ఇకనైనా ప్రభుత్వం పరిష్కరించి, వారందరికీ షరతులు లేని రెగ్యులరైజేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీఎవీ జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు డా బాలకృష్ణ, ప్రదాన కార్యదర్శి దామగట్ల కుమార్, చీఎవీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌస్ పాషా,డా.జగన్, డా రామకృష్ణ రెడ్డి, సాయి కంఠ, డా.మహతి, డా. సంధ్య రాణి, వివిధ విభాగాలకు చెందిన చీఎవీ ఉద్యోగులు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు.

దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలునాయక్

- **రామాలయం, మార్కండేయ స్వామి ఆలయం, పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు**

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద్య : దేవరకొండ పట్టణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న నేపథ్యంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారు శనివారం పలు ఆలయాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రామాలయంలో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

దేవరకొండ పట్టణంలోని మొదటి వార్డులో గల రామాలయంలో కొలువుదీరిన దుర్గమ్మ తల్లిని ఎమ్మెల్యే బాలునాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

మార్కండేయ స్వామి ఆలయంలో పూజలు

అనంతరం దేవరకొండ నుంచి కొండమల్లేపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న మార్కండేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకున్నారు. అదే ఆలయంలో కొలువుదీరిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

16వ వార్డులో పరమేశ్వరి అమ్మవారికి పూజలు

అనంతరం దేవరకొండ పట్టణంలోని 16వ వార్డులో ఉన్న పరమేశ్వరి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లోని భక్తులతో మాట్లాడి నవరాత్రి ఉత్సవాల విశేషాలను తెలుసుకున్నారు.

దుర్గమ్మ నవరాత్రులకు విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత

శరన్నవరాత్రులు హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినాలని, తొమ్మిది రోజులపాటు దుర్గాదేవి తొమ్మిది రూపాలను ఆరాధించడం ఈ ఉత్సవాల ప్రత్యేకతని భక్తులు విశ్వసిస్తారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి నవరాత్రులు ప్రతీకగా నిలుస్తాయి. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా ధైర్యం, ఆత్మవిశ్వాసం, మనోధైర్యం పెంపొందుతాయని భక్తుల నమ్మకం. నవరాత్రి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ఐక్యతను, భక్తిభావాన్ని, సంప్రదాయాల పరిరక్షణను చాటిచెబుతాయి. ఆలయాల్లో నిర్వహించే ప్రత్యేక పూజలు, భజనలు, కుంకుమార్చనలు భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తాయి. ఈ పవిత్ర పర్వదినాలు సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం, సేవాభావం మరింత పెంపొందించేందుకు దోహదపడతాయి. ఈ కార్యక్రమాల్లో పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నర్సింహా, ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, పొన్నెబోయిన సైదులు, ఆయా ఆలయాల భక్తులు పాల్గొన్నారు.

బతుకమ్మ.. సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీక

- **తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం పూల పండుగ**
- **సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రజలకు, ఆడబిడ్డలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు**

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సామాజిక న్యాయం, సమానత్వం, మహిళల ఐక్యతకు ప్రతిరూపమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి ఆడబిడ్డలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, అది తెలంగాణ ఆత్మకు ప్రతిరూపమని పేర్కొన్నారు. వివిధ రకాల పూలు, రంగులు, సువాసనలు కలిసి అందమైన బతుకమ్మగా రూపుదిద్దుకున్నట్లే.. భిన్న వర్గాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు చెందిన ప్రజలను ఈ పండుగ ఒక్కతాటిపైకి తీసుకువస్తుందని వివరించారు. సమాజంలోని వైవిధ్యాన్ని గౌరవిస్తూ ఐకమత్యాన్ని చాటిచెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. ప్రకృతిని, పూలను ఆరాధించే విశిష్టమైన సంస్కృతికి తెలంగాణ నెలవని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రకృతితో మమేకమవుతూ మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మను పేర్చి, ఆటపాటలతో సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సాంస్కృతిక వైభవానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఆడబిడ్డల సంక్షేమం, అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి గుర్తుచేశారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, గౌరవప్రదమైన జీవనం సాగించాలన్నదే

జీవనం సాగించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని, మహిళల ఆత్మగౌరవాన్ని, ప్రకృతిపై వారికున్న ఆరాధనా భావాన్ని ప్రతిబింబిస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. ఈ సద్దుల బతుకమ్మ ప్రతి ఇంటా ఆనందాల పూలవాన కురిపించాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం తరతరాల పాటు కొనసాగాలని, బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, సామాజిక సామరస్యానికి మరింత బలాన్నివ్వాలని అభిలషించారు.

ఈగల్ ఫోర్స్ బృందానికి డీకే ఫౌండేషన్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ జస్టిస్ కృతజ్ఞతలు

- **తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అహ్మద్ ఖాన్‌కు శాలువా, పూలగుచ్ఛంతో సత్కారం**
- **రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్ ఖాన్, సామాజిక సంక్షేమ కార్యదర్శి రుక్సానా బేగం ఆధ్వర్యంలో అభినందనలు**

రంగా రెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన : సమాజంలో ప్రజాసేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించే బృందాలను గుర్తించి అభినందించడం అభినందనీయమని డీకే ఫౌండేషన్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో డీకే ఫౌండేషన్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ జస్టిస్ తరపున తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అహ్మద్ ఖాన్‌ను శాలువా కప్పి, పూలగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈగల్ ఫోర్స్ బృందం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సేవలను అభినందించారు. డీకే ఫౌండేషన్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అహ్మద్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర సామాజిక సంక్షేమ కార్యదర్శి రుక్సానా బేగం ఈ కార్యక్రమంలో ప్రస్తావించబడిన ముఖ్యులు. ఈ సందర్భంగా అహ్మద్ ఖాన్‌కు శాలువా కప్పి, పూలగుచ్ఛం అందించి గౌరవం తెలియజేశారు. ఈగల్ ఫోర్స్ బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఈగల్ ఫోర్స్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు

సమాజంలో ప్రజల సంక్షేమం, భద్రత, సామాజిక బాధ్యతలకు సంబంధించిన కార్యక్రమాల్లో సేవలందించే బృందాలను ప్రోత్సహించడం ద్వారా మరింత బాధ్యతాయుతమైన సేవలకు స్ఫూర్తి లభిస్తుందని ఫౌండేషన్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈగల్ ఫోర్స్ బృందం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ, సమాజ హితం కోసం నిర్వహించే కార్యక్రమాలకు తమ అభినందనలు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సామాజిక సమస్యల పరిష్కారానికి సహకరించడం, యువతలో బాధ్యతాయుతమైన ఆలోచనలను ప్రోత్సహించడం వంటి అంశాల్లో వివిధ సంస్థలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. సమాజంలో మంచి కార్యక్రమాలు చేపట్టే వారిని గుర్తించి గౌరవించడం వల్ల సేవాభావం మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు.

ఐక్యత, సేవాభావమే సమాజ అభివృద్ధికి పునాది

డీకే ఫౌండేషన్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ జస్టిస్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలో న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, మానవ హక్కుల పట్ల అవగాహన పెంపొందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ, సామాజిక బాధ్యతతో పనిచేసే ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించాలని తెలిపారు. ప్రజాసేవలో గుర్తింపు, గౌరవం అనేవి మరింత బాధ్యతగా పనిచేయడానికి ప్రేరణనిస్తాయని, వివిధ సంస్థలు పరస్పర సహకారంతో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని అభిప్రాయపడ్డారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. “సేవ చేసే చేతులను గౌరవించడం సమాజ బాధ్యత.. మంచి పనులను అభినందించడం మరింత సేవకు ప్రేరణ.. ఐక్యత, న్యాయం, మానవత్వంతోనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యం.” ఈ కార్యక్రమంలో డీకే ఫౌండేషన్ ఆఫ్ ఫ్రీడమ్ అండ్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అహ్మద్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర సామాజిక సంక్షేమ కార్యదర్శి రుక్సానా బేగం పేర్లు ప్రస్తావించబడ్డాయి. అహ్మద్ ఖాన్‌ను శాలువా, పూలగుచ్ఛంతో సత్కరించి, ఈగల్ ఫోర్స్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, బిఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియా సమావేశం పాయింట్స్..

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17 : నవంబర్ 3న ఢిల్లీలో మీటింగ్ జరగబోతున్నది. ఎజెండా కూడా విడుదలైంది. గోదావరి కావేరీ లింకును ఈ ఎజెండాలో చేర్చుతూ అన్ని రాష్ట్రాలకు పంపారు. గోదావరి కావేరీ లింకు పేరుతో తెలంగాణపై పెద్ద కుట్ర జరగుతున్నది. తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనం రాస్తున్నారు. అడ్డుకోవాల్సిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్రకు మద్దతు పలుకుతూ చారిత్రక ద్రోహానికి పాల్పడుతున్నడు. చంద్రబాబు అక్టోబర్ 7, 2026 నాడు గోదావరి కావేరీ లింకును పోలవరం నుంచి చేపట్టాలని, ఎజెండాలో చేర్చాలని లేఖ రాసారు. లేఖ రాయగానే ఎజెండాలో పొందుపర్చడం, నవంబర్ 3న మీటింగ్ పెట్టడం జరుగుతున్నది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం కుక్కిన పేనుల్లా పడి ఉన్న తెలంగాణ ద్రోహులంతా ఇవాళ మళ్ళా నిద్రలేచారు. పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టుతో గోదావరి జలాలను అక్రమంగా ఆంధ్రకు తరలించేందుకు విష కూటమిలా తయారయ్యారు. తెలంగాణలో రేవంత్ సర్కార్ ఏర్పడిన మరుక్షణం నుంచే, ఏపి సిఎం చంద్రబాబు గోదావరీ జలాల దోపిడీ మొదలు పెట్టిండు. కోవర్టు రేవంతు తెలంగాణ నీటి హక్కులు నిండా ముంచుతున్నడు. గోదావరి జలాలను కొల్లగొట్టేందుకు ఏపీ సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తూనే ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మొద్దు నిద్రలో ఉంటే, ఆ ఎత్తులను బిఆర్ఎస్ చిత్తు చేస్తూ వస్తున్నది. గోదావరిలో 200 టీఎంసీలు తీసుకుపోయేందుకు తొలుత పోలవరం-బనకచర్లను తెరమీదికి తీసుకొచ్చారు. ఆ తర్వాత నల్లమలసాగర్‌గా పేరు మార్చారు. ఇప్పుడు కేంద్రంతో ఒప్పించి దానిని గోదావరి-కావేరి నదుల అనుసంధానం పేరిట బనకచర్లకు మార్గం సుగమం చేసుకునేందుకు సిద్ధమయ్యారు. చంద్రబాబు ఇప్పుడు గోదావరి కావేరి ముసుగులో మూడో ప్రతిపాదనకు తీసుకువచ్చారు. నేరుగా పోలవరం నుంచి బొల్లపల్లి, నాగార్జున సాగర్ సోమశిల ద్వారా కావేరికి నీళ్లు తరలించే ప్లాన్ చేసిండు. గోదావరి బనకచర్ల, గోదావరి నల్లమల సాగర్ ఫెయిల్ కావడంతో మొత్తం తెలంగాణ నదీ జలాలను కబలించే కుట్ర.. అడ్డుకోవాల్సిన రేవంత్ రెడ్డి పూర్తిగా దాసోహం చేస్తున్నడు. పోలవరం నుంచి కావేరికి నేరుగా కలిపి అనుసంధానంలో తెలంగాణ లేకుండా చేసారు. కేసీఆర్ హెచ్చరించినట్టు.. 'కత్తి పరాయి వాడిదే కానీ..పొడిచే చెయ్యి' మనోడిదే! ఆ 'చెయ్యి' తెలంగాణ నోట్లో మట్టికొడుతున్నది. ఆ చెయ్యి.. మన ఎవుసం కూలగొట్టి, పరాయి పల్లకీ మోస్తున్నది. తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి తాకట్టు పెడుతున్నది. గురుదక్షిణ అని నువ్వు అనుకుంటున్నవు, కానీ ఇది అంతకు మించిన జాతి ద్రోహం. నువ్వు చేస్తున్న జల ద్రోహానికి భవిష్యత్ తరాలు కూడా నిన్ను క్షమించవు రేవంత్ రెడ్డి. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో మేం అనేక సార్లు హెచ్చరించినం..చంద్రబాబుతో జాగ్రత్తగా ఉండాలని చెప్పినం. మా గురువు మా గురువు అంటూ గోదావరి జలాలను వదలిపెట్టిండు. ఇప్పుడేమైంది అసలుకే ఎసరు వచ్చింది. ఈ రేవంత్ రెడ్డి.. ఇన్నాళ్లూ మనకు నీళ్లు ఉన్నా.. నీటి హక్కులు ఉన్నా వినియోగించలేదు.ఇప్పుడు ఏకంగా నీటి హక్కులే లేకుండా చేస్తున్నడు. ఇప్పటికే రిజర్వాయర్లలో నీటి నిల్వ లేదు, పంట పోలాలకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి. ఎల్ ని నో ఎఫెక్ట్ ఉంటుందని 9 నెలల నుంచి మొత్తుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమైన రేవంత్ రెడ్డి నేడు ఎల్ ని నో పేరు చెప్పి చేతులెత్తేసిండు. రైతులు, ప్రజలను మీ సావు మీరు సావండి అంటున్నడు. ఇంక ఈ మొనగాడు మొన్న ఏమన్నడు.. 'ఏదైనా కొనగలం కానీ నీళ్లను కొనలేం అంటున్నడు'.మరి అంతటి ప్రాధాన్యం గల నీళ్ల విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నవు రేవంత్ రెడ్డి. ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని మొదటి నుంచి చెబుతున్నాం.. చనిపోయిన పెద్ది సుదర్శన్ రెడ్డి గారు పోరాడారు. దేవాదులలో నీళ్లు వస్తున్నయి. పది మోటార్లు నడవాల్సిన చోట మూడే ఎందుకు నడుపుతున్నావు అని నిలదీసినం. తెలంగాణ భవన్‌లో మాట్లాడినం, వరంగల్ జిల్లాలో మాట్లాడినం. ఈరోజు పైసలు పెట్టి ఏదైనా కొనొచ్చు, నీళ్లు కొనలేం అంటున్నడు. దేవాదులలో పదికి పది మోటార్లు ఎందుకు నడపలేదు.ఈరోజు వరంగల్ లో కరువు వచ్చేది కాదు కదా.. నువ్వు వదిలి పెడితే చంద్రబాబు ఒడిసి పట్టిండు, ఏపీలో కరువు లేదు. తెలంగాణ కంటే తక్కువ వర్షపాతం ఏపీలో నమోదైంది. కానీ అక్కడ క్రాప్ హాలిడే లేదు, ఇక్కడ మాత్రం పంటలు వేయొద్దు అంటున్నవు దేవాదులలో 10 మోటార్లు నడిపితే చెరువులు, చెక్ డ్యాంలు, రిజర్వాయర్లు నిండేవి కరువు ఉండేది కాదు. శ్రీశైలంలో నిల్వ నీళ్లు ఉన్నా లిఫ్ట్ చేయలేదు. 5 మోటార్లు ఉన్న కల్వకుర్తిలో 3 మోటార్లు 7,8 గంటలు నడిపావు.. నువ్వు వదిలిపెడితే చంద్రబాబు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పానికి నీళ్లు తీసుకువెళ్లాడు.. ఏపీలో జలహారతి, తెలంగాణలో కన్నీళ్ల హారతి.. పాలమూరుకు, తెలంగాణకు కాలం తెచ్చిన కరువు కాదు, రేవంత్ తెచ్చిన కరువు.. కన్నెపల్లిలో మోటార్లు నడపాలని డిమాండ్ చేస్తే నడపలేదు. ఎన్డీఎస్ఏ పేరు చెప్పి కాలయాపన చేసినవు.. నీళ్లు లిఫ్ట్ చేయడం రాష్ట్ర నిర్ణయం మాకు సంబంధం లేదు అని హైకోర్టులో ఎన్డీఎస్ఏ అఫిడవిట్ వేసి చెంప చెల్లుమనేలా చెప్పింది. సిడబ్లుపిఆర్ఎస్ తన నివేదికలో అన్నారం, సుందిళ్ల అద్భుతంగా ఉన్నాయని చెప్పాయి. కన్నెపల్లిలో కట్క ఒత్తితే నీళ్లు లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నా, బారాణ తెలంగాణకు, హైదరాబాద్ కు నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్నా రాజకీయాలు చేస్తూ లేని కరువు తెచ్చినవు రేవంత్ రెడ్డి. దేవాదుల, కన్నెపల్లి, కల్వకుర్తిలో 24 గంటల పాటు ఎందుకు మోటార్లు ఆన్ చేసి నీళ్లు ఎత్తలేదు. పంపుల వద్దకు అఖిలపక్షం తీసుకుపోదాం పదా? నీ ఫెయిల్యూర్ చూపిస్తా? ఎన్ని గంటలు నడిపినవు? ఎన్ని ఎత్తినవు తెలుస్తుంది. కల్వకుర్తిలో 35 టీఎంసీలు ఎత్తే అవకాశం ఉంటే 13 టీఎంసీలు నడిపనవు మిగిలిన నీళ్లు ఏపీకి దారాదత్తం చేసినవు. నేను రుజువు చేయడానికి రెడీగా ఉన్నా పోదాం పదా.. నువ్వు చేసిన తప్పుల నుంచి తప్పించుకోలేవు రేవంత్ రెడ్డి. గోదావరి జలాలను తరలించుకుపోయే లింకు విషయంలో చంద్రబాబు లేఖల మీద లేఖలు రాస్తున్నడు.ఢిల్లీలో మీటింగులు అటెండ్ అవుతున్నడు. నువ్వేం చేస్తున్నవు, రాతి బొమ్మ లెక్క నిలబడి చూస్తున్నవు. మన్ను తిన్న పాము లెక్క కదులవు మెదులవు. ఈనెల 7న చంద్రబాబు పాటిల్ కు లేఖ రాసింది.

చంద్రబాబు రాసిన లేఖ గోదావరిలో తెలంగాణ హక్కులకు మరణశాసనం.నదుల అనుసంధానం పేరిట మన రాష్ట్రానికి జరుగుతున్న దుర్మార్గానికి అధికారిక దస్త్రం. లేఖ మూడో పాయింట్: "గోదావరి-కావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టుకు నీటిని మళ్లించే వనరుగా ఇచ్చంపల్లి లేదా సమ్మక్క సాగర్ ను గతంలో ప్రతిపాదించింది.. ఈ ప్రతిపాదన ప్రకారం నీటిని డైవర్ట్ చేస్తే, ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర నష్టం. ఎలాంటి లాభం లేదు. పోలవరం, ఇతర ప్రాజెక్టుల నీటి వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతుంద"ని లేఖలో రాసిండు.పదేళ్ల క్రితం జరిగిన నిర్ణయాన్ని ఇప్పుడు వ్యతిరేకిస్తారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రతిపాదిస్తే ఇది సాధ్యం అయ్యింది. ఏ రాష్ట్రానికి ఎంత నీళ్లు అనేది ఆరోజు జరిగిన మీటింగ్ లో నిర్ణయించారు. గోదావరి పరివాహక ప్రాంతాలకు ఆ మెమరాండం కూడా పంపడం జరిగింది.తెలంగాణ నుంచి తీసుకుపోవాలని అన్ని రాష్ట్రాలు ఒప్పుకున్నయి. ఇచ్చంపల్లి నుంచి తీసుకుపోయేందుకు.. 10.06.2024 నాడు జరిగిన మీటింగ్‌లో మధ్యప్రదేశ్, 11.06.2024 మీటింగ్ లో తమిళనాడు,. 03.09,2026 నాడు కర్ణాటక, పుదుచ్చేరిలు ఒప్పుకున్నాయి.కానీ చంద్రబాబు మాత్రం తెలంగాణకు ప్రయోజనం వద్దు అంటున్నడు. లేఖలో ఆరో పాయింట్: చంద్రబాబు ఇంకేం అంటడు. గోదావరి నుంచి తరలించిన నీటిని నేరుగా నాగార్జున సాగర్ రిజర్వాయర్ లోకి వదలడానికి బదులుగా, బొల్లపల్లి రిజర్వాయర్ ను వినియోగించాలని అంటడు. 150 టీఎంసీలు నింపుకుంట అంటడు. మరి తెలంగాణ హక్కులు ఏం కావాలి. సమక్క నుంచి నాగార్జున సాగర్ మీదుగా తీసుకువెళ్తే తెలంగాణకు నీళ్లు వస్తయి, కరువు వస్తే మనం వాడుకోవచ్చు. మనకు నీటి హక్కులు ఉంటయి. ఇచ్చంపల్లి నుంచి నాగార్జున సాగర్ మీదుగా నదుల అనుసంధానం జరగాలని కేంద్రం ఒప్పుకున్నది, సరిహద్దు రాష్ట్రాలు ఒప్పుకున్నయి. మేము ముందు నుంచి ఒకటే చెబుతున్నాం.. ఇచ్చంపల్లి కావేరీ లింకు విషయంలో.. మా రాష్ట్రానికి 968టీఎంసీలకు మాకు అనుమతి ఇవ్వాలి, తీసుకుపోయే నీళ్లలో 50శాతం మాకు ఇవ్వాలి, మా నీళ్లు ఒక్క చుక్క ముట్టుకోకుండా ముందుకు వెళ్తే నదుల అనుసంధానంకు ఒప్పుకుంటామని స్పష్టంగా చెప్పినం. ఇప్పుడేం జరుగుతున్నది అసలు ఇచ్చంపల్లి వద్దు, పోలవరం మార్చాలి అంటున్నరు. నాగార్జున సాగర్ మీదుగా వద్దు బొల్లపల్లి తీసుకుపోతం అంటున్నరు. మనకు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి? 139 టీఎంసీలు పెండింగ్ లో ఉన్నయి. వార్ధా, సమ్మక్క, మూడో టీఎంసీలు కాంగ్రెస్ చేతగాని తనం వల్ల వాపస్ వచ్చింది. ఇచ్చంపల్లి నుంచి నాగార్జున సాగర్ మీదుగా పోతే 2,38,236 ఎకరాలకు నీళ్లు అందుతాయి. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సాగు నీళ్లు వస్తయి. ఇది ఆనాటి కేంద్రం ఎంఓయూలో నే స్పష్టంగా ఉంది. ఇప్పుడు ప్రతిపాదన మార్చితే తెలంగాణ పరిశ్రమలకు నీళ్లు, తాగు నీరు, సాగు నీరు పరిస్థితి ఏమిటి? మొదట ఉండే రాష్ట్రం తెలంగాణ మన వాటా మనకు రాకుండా చేస్తున్నారు. చంద్రబాబు లేఖ రాసి పది రోజులు అవుతున్నా నీకు సోయి రాదు పెదవి విప్పవు. అసలు ఇంటర్ లింకింగ్ నుంచి సమ్మక్క సాగర్ ను ఎందుకు తీసేస్తున్నరు. గతంలో సమ్మక్క సాగర్ కు 45 టీఎంసీ అనుమతి ఇవ్వొద్దు, మా పోలవరంకు నష్టం అవుతుంది అని ఏపీ లేఖ రాసింది. వాళ్లు వెంటనే డీపీఆర్ వాపస్ పంపారు. లేఖలో గోదావరి కావేరీ లింకు విన్ విన్ సిట్యుయేషన్ అంటున్న చంద్రబాబు గారు..ఏ విధంగా విన్ విన్ సిట్యుయేషన్ అవుతుంది చంద్రబాబు చెబుతారా? రేవంత్ చెబుతారా? కేంద్రం చెబుతుందా.. తెలంగాణకు నష్టం చేసే ఈ ప్రతిపాదన ఎలా విన్ విన్ సిట్యుయేషన్ అవుతుంది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మొన్న ఏపీకి వచ్చిండు. చేయి చేయి కలుపుదాం దక్షాణిదికి మేలు చేసుకుందాం అని మాట్లాడుకున్నరు. అసలు ఏం జరుగుతుందో తెలుసా రేవంత్ రెడ్డి. కర్ణాటకను ఒప్పించేందుకు చంద్రబాబు ఆఫర్ ఇచ్చిండు. మేము కింద గోదావరి నీళ్లు వాడుకుంటం, పైన ఆల్మట్టిలో 16 టీఎంసీలు ఆపుకో. కానీ పోలవరం లింకుకు ఒప్పుకో అంటున్నడు. అల్రెడీ పోలవరం డైవర్షన్ లో 21 టీఎంసీలు, ఇప్పుడు 16 టీఎంసీలు అంటే 37 టీఎంసీలు కృష్ణాలో ఆగితే పాలమూరు జిల్లాకు నష్టం. ఎల్ ని నో నేపథ్యంలో నీళ్ల ప్రాధాన్యం అర్థమైన తర్వాత ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఎందుకు నోరు మెదపడం లేదు? ప్రపంచంలో నీళ్ల యుద్దాలు జరుగుతాయి అంటున్నరు. మీరు, నేను శాశ్వతం కాదు, తెలంగాణ శాశ్వతం.. రాష్ట్ర హక్కులను కాలరాసే హక్కు నీకు లేదు రేవంత్ రెడ్డి.. జాతీయ ప్రయోజనాలు అంటే ఒక రాష్ట్రానికి మేలు జరగటం కాదు.ఇచ్చంపల్లి నుంచి లింకు ప్రాజెక్టు వెళ్తే అన్ని రాష్ట్రాలకు ఉపయోగం. కానీ కేంద్రం ఏం చేస్తున్నది. చంద్రబాబు ఏం చెబితే అదే చేస్తారా.. 16 మంది ఎంపీలు ఉండి గడ్డి పీకుతున్నారా. ఈ ప్రతిపాదన కేంద్రం ఒప్పుకుంటే తెలంగాణ జాతికిశ్వాశ్వతంగా ద్రోహం చేసినట్లే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం? మీ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటి. రేవంత్ గురు దక్షిణ చెల్లిస్తుంటే, బిజేపీ ఎందుకు స్పందించడం లేదు? కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు తెలంగాణ హక్కులను కాపాడే బాధ్యత లేదా? కేఎల్ రావు గొప్పవారు అని ఏపీ వాళ్లు కీర్తిస్తారు. ఆ కేఎల్ రావు గారే గోదావరి కావేరీ లింకు ఇచ్చంపల్లి మీదుగా తీసుకుపోవాలని చెప్పారు. వారు చెప్పినా వినరా? ఏపీ ప్రయోజనాలే దేశ ప్రయోజనాలు అవుతాయా?..చంద్రబాబు ఎంపీలను చేతిలో పెట్టుకొని ఆడిస్తే కేంద్రం ఆడుతుందా?.. తెలంగాణ జాతికి మోసం చేస్తాం అంటే తెలంగాణ ప్రజలు ఊరుకోరు. ఊరుకునే గడ్డ కాదు, ఎలాంటి పోరాటినికైనా సిద్ధం. ఈ ప్రతిపాదనలు వెంటనే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేస్తున్నాం.. చంద్రబాబు గారు ఎందుకు తెలంగాణకు నష్టం చేకూరేలా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు ఎందుకు దెబ్బ తీస్తున్నారు. బాధ్యత లేని వాడు సీఎం అయితే ఎట్లుంటదో తెలంగాణ బెస్ట్ ఉదాహరణ.. మాకు ఏపీ, తమిళనాడు మీద ద్వేశం లేదు కానీ మాకు నష్టం జరిగితే చూస్తూ ఊరుకోం... సర్ ప్లస్ వాటర్ ఉందంటున్న చంద్రబాబు గారు. అసలు సర్ ప్లస్ వాటర్ ఎంతుంది, తెలంగాణ వాటా ఎంత అది తేలకుండా వాడుకుంటాం అంటే ఏమన్నట్లు మా తెలంగాణ పరిస్థితి ఏమిటి?.. సర్ ప్లస్ వాటర్ మీద ప్రాజెక్టు అనుమతించరు. అసలు గోదావరి కావేరీ నీళ్లు ఎక్కడివి అంటే.. చత్తీస్ గడ్ వినియోగించని 148 టీఎంసీలు. వీటిని గోదావరి కావేరీ లింకుకు వాడుతం అన్నరు. ఛత్తీస్‌గఢ్ వినియోగించుకోని 148 టీఎంసీలను మళ్లించాలనే లక్ష్యంతో గోదావరి కావేరి లింకు ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. ఈ మళ్లించే 148 టీఎంసీల జలాల్లో తెలంగాణకు 43, ఏపీకి 44, తమిళనాడుకు 42.5, పుదుచ్చేరికి 2.5, కర్ణాటక రాష్ట్రానికి 16 టీఎంసీలను పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ నీళ్లన్నీ నువ్వే తీసుకుపోతే తెలంగాణ ఏం కావాలి. నేషనల్ ప్రాజెక్టు అంటున్నరు. మాకు నష్టం చేసేది నేషనల్ ప్రాజెక్టు ఎలా అవుతుంది. కాళేశ్వరం, పాలమూరు నేషనల్ ప్రాజెక్టు అడిగితే మాకు ఇవ్వలేదు. తెలంగాణకు ఒక్క నేషనల్ ప్రాజెక్టు వద్దా? కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కోవాలి. రేవంత్ నోరు విప్పాలి.ఆనాడు ఉద్యమకారులపై రైఫిల్ ఎక్కుపెట్టినోడు... చంద్రబాబుతో కలిసి తెలంగాణ తొలి ప్రభుత్వాన్ని, కూలగొట్టబోతూ రెడ్ హ్యాండెడ్ గా దొరికి పోయినోడు ముఖ్యమంత్రి రేవంతు. నిజమైన కాంగ్రెస్ నాయకులారా.. తెలంగాణ గడ్డకు పచ్చ కాంగ్రెస్ చేస్తున్న ద్రోహాన్ని ఇప్పటికైనా అడ్డుకోండి. ఇకనైనా బాబుకు చేసే బానిసత్వం మానుకోవాలనీ, తెలంగాణ హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్ళతో పెకలిస్తాం, బిజేపీకి బుద్ధి చెబుతాం అని హెచ్చరిస్తున్నాం. ఈ మీడియా సమావేశంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యేలు గంద్ర వెంకటరమణ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహాశక్తి అమ్మవారి దర్శనం.. కేంద్ర హోంశాఖసహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో ఆత్మీయ భేటీ

- **కరీంనగర్ మహాశక్తి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన బంజారా నాయకులు**
- **ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని అమ్మవారికి ప్రార్థనలు**
- **సామాజిక ఐక్యత, ప్రజా సంక్షేమం, సోదరభావం ప్రాధాన్యంపై నాయకుల చర్చ**

రంగా రెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన : ఆధ్యాత్మిక చింతనతో మనసుకు ప్రశాంతత లభిస్తుందని, దైవభక్తి మానవీయ విలువలను పెంపొందించడంతోపాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయాన్ని సురేష్ నాయక్ ఇస్లావత్ తదితర నాయకులు సందర్శించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారి ఆశీస్సులు పొందుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ప్రార్థించారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు పరిఢవిల్లాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా మహాశక్తి అమ్మవారిని దర్శించు కోవడం ద్వారా ఆధ్యాత్మిక ప్రశాంతతను పొందిన నాయకులు, ప్రజల సంక్షేమం, సమాజ అభివృద్ధి, సామాజిక సంబంధాల బలోపేతం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని గుర్తుచేసుకున్నారు. భక్తి అనేది కేవలం ఆచారాలకే పరిమితం కాకుండా ఇతరుల పట్ల గౌరవం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలనే తపన, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించే మార్గంగా నిలవాలని అభిప్రాయపడ్డారు.

మహాశక్తి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు

కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం సందర్శన సందర్భంగా నాయకులు అమ్మవారిని దర్శించుకుని భక్తితో ప్రార్థనలు చేశారు. ప్రజల జీవితాల్లో ఎదురయ్యే కష్టాలు తొలగి, ప్రతి ఒక్కరికీ సంతోషకరమైన జీవితం లభించాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు, ఉద్యోగులు, యువత, మహిళలు, విద్యార్థులు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని, ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో జీవిస్తూ కుటుంబాలతో సంతోషంగా ఉండాలని, యువతకు మంచి విద్య, ఉపాధి అవకాశాలు లభించాలని, సమాజంలో పరస్పర సహకారం పెరగాలని కోరుకున్నారు. మానవత్వం, సేవాభావం, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగినప్పుడే సమాజంలో సానుకూల మార్పులు సాధ్యమవుతాయని నాయకులు పేర్కొన్నారు. ఆలయ దర్శనం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వ్యక్తిగత విశ్వాసాన్ని బలోపేతం చేయడమే కాకుండా కుటుంబ సభ్యులు, మిత్రులు, సామాజిక నాయకుల మధ్య అనుబంధాలను మరింత పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. భక్తితో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవడం ద్వారా సమాజానికి మేలు చేయవచ్చని తెలిపారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో మర్యాదపూర్వక భేటీ

మహాశక్తి అమ్మవారి దర్శనం అనంతరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను సురేష్ నాయక్ ఇస్లావత్ తదితర నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో ఆత్మీయంగా పలకరించుకుని పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నారు. వివిధ సామాజిక అంశాలపై చర్చించడంతోపాటు ప్రజల సంక్షేమం, సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం వంటి అంశాల ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. ప్రజా

జీవితంలో సామాజిక సంబంధాలు, పరస్పర గౌరవం ఎంతో ముఖ్యమైనవని, వివిధ వర్గాల ప్రజల మధ్య సత్సంబంధాలను పెంపొందించడం ద్వారా సమాజంలో శాంతియుత వాతావరణాన్ని బలోపేతం చేయవచ్చని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజల ఆకాంక్షలను తెలుసుకోవడం, వారి సమస్యల పట్ల బాధ్యతాయుతంగా స్పందించడం, సమాజ అభివృద్ధికి తోడ్పడే అంశాలపై చర్చించడం అవసరమని పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా నాయకులు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. ప్రజాసంబంధాలను బలోపేతం చేసుకోవడం, సామాజిక అంశాలపై పరస్పర అవగాహన పెంపొందించుకోవడం వంటి విషయాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ భేటీ మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

సామాజిక ఐక్యతతోనే సమాజ ప్రగతి

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ, ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు సాగినప్పుడే అభివృద్ధి ఫలాలు విస్తృతంగా అందుతాయని నాయకులు పేర్కొన్నారు. సామాజిక ఐక్యత అనేది సమాజ బలోపేతానికి పునాది అని, విభిన్న అభిప్రాయాలను గౌరవిస్తూ అందరినీ కలుపుకుపోయే దృక్పథం అవసరమని తెలిపారు. సామాజిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సమావేశాలు, ప్రజలతో జరిగే పరస్పర భేటీలు సంబంధాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం, అవసరమైన చోట సహకారం అందించడం, యువతలో సేవాభావాన్ని పెంపొందించడం, మహిళలకు గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించడం వంటి అంశాలకు సమాజంలో ప్రాధాన్యం ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలని, ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. వ్యక్తిగత ప్రయోజనాలకంటే సమాజ శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడు సామాజిక సంబంధాలు మరింత బలపడతాయని తెలిపారు.

ఆధ్యాత్మికతతో పాటు సేవాభావం అవసరం

దైవదర్శనం మనిషిలో విశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు మంచి ఆలోచనలకు ప్రేరణనిస్తుందని, ఆ ఆలోచనలను ఆచరణలో పెట్టినప్పుడే వాటికి నిజమైన విలువ ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. దేవాలయాలను సందర్శించడం ద్వారా పొందే ఆధ్యాత్మిక స్ఫూర్తి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనగా మారాలని, సమాజంలోని పేదలు, బలహీన వర్గాలు, అవసరంలో ఉన్నవారి పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని తెలిపారు. ప్రజల మధ్య పరస్పర నమ్మకం పెంపొందించడం, సామాజిక సమస్యల పరిష్కారానికి సహకరించడం, శాంతి సౌభ్రాతృత్వాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అభిప్రాయపడ్డారు. కుటుంబ వ్యవస్థ బలోపేతం కావాలన్నా, యువతకు మంచి భవిష్యత్తు లభించాలన్నా సమాజంలో ఐక్యత, సహకారం, నైతిక విలువలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహాశక్తి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, సమాజంలో పరస్పర గౌరవం, సోదరభావం మరింత పెరగాలని నాయకులు ఆకాంక్షించారు.

ప్రజల సుఖసంతోషాలే ప్రధాన ఆకాంక్ష

కరీంనగర్ మహాశక్తి ఆలయ దర్శనం, అనంతరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో జరిగిన మర్యాదపూర్వక భేటీ సందర్భంగా సురేష్ నాయక్ ఇస్లావత్ తదితర నాయకులు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సంబంధాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ప్రజలందరూ సంతోషంగా జీవించాలని, సమాజంలో శాంతి నెలకొనాలని, ప్రతి ఒక్కరికీ అభివృద్ధి అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. "దైవభక్తి మనసుకు ప్రశాంతతను అందిస్తుంది.. మానవత్వం మనుషులను దగ్గర చేస్తుంది.. సామాజిక ఐక్యత సమాజాన్ని బలోపేతం చేస్తుంది. ప్రజల సుఖసంతోషాలు, సమాజ అభివృద్ధి, సోదరభావమే మనందరి ఆకాంక్ష కావాలి." ఈ కార్యక్రమంలో అశోక్ రాథోడ్, సురేష్ నాయక్ ఇస్లావత్, వసంత్ నాయక్, విశాల్ నాయక్, రాఘవేంద్ర నాయక్, సదానంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. మహాశక్తి అమ్మవారి దర్శనంతో ఆధ్యాత్మిక స్ఫూర్తిని పొందిన నాయకులు, అనంతరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసి ఆత్మీయంగా ముచ్చటించడం ఈ పర్యటనలో ప్రధానంగా నిలిచింది.

శివగంగ రాజరాజేశ్వరి ఆలయంలో సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు

- **అమ్మవారిని దర్శించుకుని అభిషేకం.. ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థన**
- **మహేశ్వరం నియోజకవర్గం, తెలంగాణ ప్రజలకు ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్ష**

రంగా రెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన : మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని సుప్రసిద్ధ శివగంగ రాజరాజేశ్వరి రాజరాజేశ్వర దేవస్థానంలో మాజీ మంత్రి, శాసనసభలో ఉప సభాపక్ష నాయకురాలు, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఆమె స్వామివారికి అభిషేకం నిర్వహించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

పూర్ణకుంభంతో ఘన స్వాగతం

శివగంగ రాజరాజేశ్వరి రాజరాజేశ్వర దేవస్థానానికి చేరుకున్న పి. సబితా ఇంద్రారెడ్డికి ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో ఆమెను ఆహ్వానించి, అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన పూజలు భక్తులను ఆధ్యాత్మిక అనుభూతికి గురిచేశాయి. అమ్మవారిని దర్శించుకున్న సబితా ఇంద్రారెడ్డి భక్తితో పూజలు నిర్వహించి, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. ఆలయ సంప్రదాయాలకు

అనుగుణంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆమెకు వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శాలువా కప్పి సత్కరించారు.

ప్రజలందరిపై అమ్మవారి కరుణ ఉండాలి

ఈ సందర్భంగా పి. సబితా ఇంద్రారెడ్డి ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని, కుటుంబాల్లో ఆనందం నిండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు మన సంప్రదాయాలు, సంస్కృతిని భావితరాలకు అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఆలయాలు కేవలం ప్రార్థనా స్థలాలే కాకుండా ప్రజల్లో ఐక్యత, ఆత్మీయత, ధర్మబద్ధమైన జీవన విధానాన్ని పెంపొందించే ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలుస్తాయి. ఈ నేపథ్యంలో శివగంగ రాజరాజేశ్వరి రాజరాజేశ్వర దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించాయి.

భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

శివగంగ రాజరాజేశ్వరి రాజరాజేశ్వర దేవస్థానం మహేశ్వరం ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక క్షేత్రంగా భక్తుల ఆదరణ పొందుతోంది. ఈ ఆలయంలో నిర్వహించే పూజలు, అభిషేకాలు భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తాయి. ప్రత్యేక పూజల సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ కుటుంబాల శ్రేయస్సు కోసం ప్రార్థించారు. పి. సబితా ఇంద్రారెడ్డి ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొనడంతో అక్కడ భక్తిమయ వాతావరణం నెలకొంది. వేద పండితులు ఆలయ సంప్రదాయాల ప్రకారం పూజా కార్యక్రమాలను నిర్వహించి, ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సుఖశాంతులతో వర్ధిల్లాలి ప్రతి కుటుంబం

ప్రజల జీవితాల్లో సంతోషం, ఆరోగ్యం, శాంతి నెలకొనాలని, రైతులు, కార్మికులు, మహిళలు, యువతతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని ప్రార్థించారు. "దైవభక్తి మనిషికి ఆత్మవిశ్వాసాన్ని, మనశ్శాంతిని అందిస్తుంది. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలి. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలి" అనే ఆకాంక్షతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు, ఆలయ వేద పండితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

6వ వార్డులో దుర్గామాత పూజలో పాల్గొన్న

5వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్య సేవానాయక్ దేవరకొండలో దసరా శోభ

- **భక్తి శ్రద్ధలతో 6వ వార్డులో దుర్గామాత ఉత్సవాలు - కౌన్సిలర్ కు ఆత్మీయ స్వాగతం**
- **దుర్గామాత ఆశీస్సులు అందుకున్న కౌన్సిలర్ శ్రీకన్య**

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద్య : దేవరకొండ పట్టణంలోని 6వ వార్డులో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహ పూజా కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 5వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్య సేవానాయక్ గారు హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు 6వ వార్డు దుర్గామాత కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు, అనుగ్రహాన్ని పొందారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీకన్య సేవానాయక్ గారు మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులతో దేవరకొండ పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను 6వ వార్డు ప్రజలు ఐక్యతతో నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం 6వ వార్డు దుర్గామాత కమిటీ సభ్యులు కౌన్సిలర్ శ్రీకన్య సేవానాయక్ గారిని శాలువాతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు దుర్గామాత కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని – జై దుర్గామాత! జై మాతా దీ! అంటూ నినాదాలు చేశారు.

దేవరకొండ మున్సిపాలిటీలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడిన చైర్మన్ శైలజ వెంకటేశ్వర్లు

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద్య: దేవరకొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో శనివారం సాయంత్రం 5గంటలకు బతుకమ్మ

ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆడిపాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం పూల పండుగ శోభతో కళకళలాడింది.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి, గౌరవ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు,మహిళా సంఘాల సభ్యులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబురాల్లో భాగమయ్యారు. మహిళ లందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్, తెలంగాణ ఆడబిడ్డ లందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

మధుయాష్కీ...

22a పై అధికారులు తప్పుదోవ పట్టించారని ఏకంగా మంత్రి చెప్తున్నారు. అధికారులు తప్పుదోవ పట్టించడం ఏంటి.? ముఖ్యమంత్రి బొగ్గు కొరత పై ఉన్నత స్థాయి సమీక్ష చేయాల్సి

వచ్చింది.. అధికారులు ఏం చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన అధికారులు... మంత్రులను తప్పుదోవ పట్టిస్తున్నారు. మా ప్రభుత్వం బాగా పనిచేస్తుంది, సీఎం వర్క్ బావుంది అని చాలా మంది అంటున్నారు.. కానీ ప్రచారం చేసుకోలేకపోతున్నాం అని చెప్తున్నారు. పూర్తి గా అధికారుల మీద ఆధారపడడం వల్ల నష్టం జరుగుతుంది. ప్రభుత్వ ఇంటిలిజెన్స్ వ్యవస్థ... ఇంకా బాగా పనిచేయాల్సిన అవసరం ఉంది.

ఎంపీ వద్దిరాజు తెలంగాణ ఆడబిడ్డలందరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 17 : సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ఆడబిడ్డలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన ఈ పండుగ సందర్భంగా ఆడబిడ్డలు ప్రకృతిని,పువ్వులను, గౌరమ్మను ఆరాధిస్తారని, బంధుమిత్రులతో కలిసి ఇష్టంగా, ఉత్సాహంగా, సంతోషంగా జరుపుకుంటారన్నారు. ఈ పండుగ చివరి రోజు తొమ్మిదవ రోజున ఆడబిడ్డలు తంగేడు, గునుగు, గుమ్మడి, బంతి,చామంతి తదితర తీరొక్క పూలతో ఆడబిడ్డలు బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చి పిల్లాపాపలతో కలిసి ఆడిపాడుతారన్నారు. అనాదిగా ఎంతో విశిష్టత కలిగిన ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం సందర్భంగా బతుకమ్మ పండుగ ప్రజలను మరింత ఐకమత్యంతో ముందుకు నడిపించిందని ఆయన చెప్పారు.కేసీఆర్ పాలనలో ఈ పండుగను అధికారికంగా జరిపించారని,మరింత ప్రాచుర్యం తీసుకువచ్చారని.. ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించడంతో ప్రఖ్యాత "ఆక్స్ ఫర్డ్"డిక్షనరీలో "బతుకమ్మ"పదం చేర్చబడిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఈ విశిష్టమైన పండుగ సందర్భంగా రాష్ట్రంలోని లోని మహిళామణులు, దేశవిదేశాల్లో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ ఆడబిడ్డలందరికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

జ్ఞాన సరస్వతి అమ్మవారికి వడిబియ్యం సమర్పించిన డాక్టర్ అనురాధ

- **అచ్చంపేట దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. అమ్మవారి సన్నిధిలో ఆధ్యాత్మిక వైభవం**
- **సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఆధ్వర్యంలో భక్తిపూర్వక కార్యక్రమం**
- **ప్రజల సుఖసంతోషాలు, మహిళల ఆయురారోగ్యాలు, కుటుంబాల అభివృద్ధి కోసం అమ్మవారికి ప్రార్థనలు**

రంగా రెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన : భక్తి, విశ్వాసం, సంప్రదాయం భారతీయ సంస్కృతికి ప్రతీకలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో ప్రశాంతతను నింపడంతోపాటు కుటుంబాల్లో సంతోషం, సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని పలువురు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అచ్చంపేట పట్టణంలోని జ్ఞాన సరస్వతి దేవి, భక్త మార్కండేయ దేవాలయంలో భక్తిపూర్వక వాతావరణం నెలకొంది. దేవాలయంలో అమ్మవారికి వడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ అందరి దృష్టిని ఆకర్షించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి డాక్టర్ చిక్కుడు అనురాధ అచ్చంపేట పట్టణంలోని జ్ఞాన సరస్వతి దేవి, భక్త మార్కండేయ దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. సంప్రదాయ బద్ధంగా వడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తిశ్రద్ధలతో అమ్మవారి సన్నిధిలో ప్రార్థనలు చేస్తూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సిరిసంపదలు వెల్లివిరియాలని, మహిళలు సౌభాగ్యంతో వర్ధిల్లాలని, పిల్లలు విద్యలో రాణించాలని, యువతకు ఉజ్వల భవిష్యత్తు లభించాలని ప్రార్థించారు.

సంప్రదాయాలకు ప్రతీకగా వడిబియ్యం సమర్పణ

తెలుగు సంస్కృతి, సంప్రదాయాల్లో వడిబియ్యం సమర్పణకు విశిష్టమైన స్థానం ఉంది. కుటుంబ క్షేమం, సౌభాగ్యం, శుభం కలగాలని ఆకాంక్షిస్తూ భక్తులు సంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అచ్చంపేటలోని జ్ఞాన సరస్వతి దేవి, భక్త మార్కండేయ దేవాలయంలో డాక్టర్ చిక్కుడు అనురాధ అమ్మవారికి వడిబియ్యం సమర్పించి పూజల్లో పాల్గొనడం ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. అమ్మవారి సన్నిధిలో భక్తితో ప్రార్థనలు చేసిన ఆమె, ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు పెరగాలని, పెద్దలకు ఆరోగ్యం, పిల్లలకు మంచి విద్య, యువతకు ఉపాధి అవకాశాలు లభించాలని, రైతులు తమ పంటల్లో మంచి ఫలితాలు సాధించాలని, కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన ఫలితం దక్కాలని భక్తులు కోరుకున్నారు. దేవాలయాల్లో నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను గుర్తుచేస్తాయని, సంప్రదాయాల పట్ల భావితరాల్లో గౌరవాన్ని పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఆధునిక జీవనశైలిలోనూ మన సంస్కృతి, ఆచార వ్యవహారాలను పరిరక్షించుకుంటూ ముందుకు సాగడం అవసరమని పేర్కొన్నారు.

జ్ఞాన సరస్వతి దేవి సన్నిధిలో ప్రత్యేక పూజలు

విద్య, జ్ఞానం, విజ్ఞానానికి ప్రతీకగా భావించే జ్ఞాన సరస్వతి దేవి సన్నిధిలో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. విద్యార్థులు చదువుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, యువతకు విద్యతోపాటు నైపుణ్యాలు పెంపొందించుకునే అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా కుటుంబ, సామాజిక పురోగతికి కూడా పునాది అని పలువురు పేర్కొన్నారు.జ్ఞానం,నైతిక విలువలు, క్రమశిక్షణ కలిగిన యువత సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని, తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవంతో వ్యవహరించాలని సూచించారు. డాక్టర్ చిక్కుడు అనురాధ అమ్మవారిని దర్శించుకుని పూజల్లో

పాల్గొనడం సందర్భంగా భక్తులు కూడా తమ కుటుంబాల క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తిభావం వెల్లివిరియగా, మహిళలు, భక్తులు సంప్రదాయబద్ధంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

భక్త మార్కండేయ దేవాలయంలో ఆధ్యాత్మిక సందడి

అచ్చంపేట పట్టణంలోని భక్త మార్కండేయ దేవాలయంలోనూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయాన్ని సందర్శించిన డాక్టర్ చిక్కుడు అనురాధ అమ్మవారికి వడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కుటుంబాల సంక్షేమం, ప్రజల ఆరోగ్యం, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. దేవాలయాలు కేవలం పూజా స్థలాలే కాకుండా ప్రజల విశ్వాసాలకు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఒకచోట చేరి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా పరస్పర పరిచయాలు, సామాజిక అనుబంధాలు పెరుగుతాయని తెలిపారు. పండుగలు, పూజలు, సంప్రదాయ కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, పేదలు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలని, అవసరంలో ఉన్నవారికి సహాయం అందేలా సమాజంలో సేవాభావం పెంపొందాలని ప్రార్థించారు.

మహిళల భాగస్వామ్యంతో భక్తిమయ వాతావరణం

ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, స్థానిక ప్రజలు, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కుటుంబ క్షేమం, పిల్లల భవిష్యత్తు, ఆరోగ్యం, సంతోషం కోసం ప్రార్థనలు చేశారు. కుటుంబ వ్యవస్థలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదని, కుటుంబ విలువలను భావితరాలకు అందించడంలో వారు ముఖ్యమైన బాధ్యతను నిర్వర్తిస్తారని పలువురు పేర్కొన్నారు. మహిళలకు గౌరవం, సమాన అవకాశాలు, విద్య, ఆరోగ్య సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పుడే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యం సంప్రదాయాల పరిరక్షణతోపాటు సామాజిక అనుబంధాల బలోపేతానికి కూడా దోహదపడుతుందని తెలిపారు. భక్తి, మానవత్వం, పరస్పర గౌరవం కలిసినప్పుడే సమాజంలో మంచి వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమం, సామాజిక సేవకు ప్రాధాన్యం

డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి, సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ దేవాలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొనడం సందర్భంగా ఆధ్యాత్మికతతోపాటు సామాజిక బాధ్యత ప్రాధాన్యాన్ని పలువురు గుర్తుచేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ అవసరంలో ఉన్నవారికి సహకరించాలని, పేదలు, నిరుపేద కుటుంబాలు, విద్యార్థులు, మహిళల అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. సమాజ అభివృద్ధి అనేది ఒక్కరి ప్రయత్నంతోనే సాధ్యం కాదని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు, సేవా సంస్థలు పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడు మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఆధ్యాత్మికత మనిషిలో సేవాభావాన్ని పెంపొందించి, ఇతరుల పట్ల బాధ్యతగా వ్యవహరించేలా ప్రేరణనివ్వాలని ఆకాంక్షించారు.

"అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలి"

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, మహిళలు సుఖసంతోషాలతో ఉండాలని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని, యువతకు ఉజ్వల భవిష్యత్తు లభించాలని భక్తులు ఆకాంక్షించారు. "భక్తి మనసుకు ప్రశాంతతను అందిస్తుంది.. సంప్రదాయం మన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది.. సేవాభావం సమాజానికి బలాన్నిస్తుంది. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి.. ప్రతి మహిళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి.. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలి." అచ్చంపేట పట్టణంలోని జ్ఞాన సరస్వతి దేవి, భక్త మార్కండేయ దేవాలయంలో జరిగిన ఈ వడిబియ్యం సమర్పణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనగా, మహిళలు, భక్తులు, స్థానిక ప్రజలు, దేవస్థాన కమిటీ సభ్యులు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఆధ్యాత్మిక విశ్వాసం, సంప్రదాయాల పరిరక్షణ, ప్రజల సుఖసంతోషాల ఆకాంక్షతో కార్యక్రమం ముగిసింది.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

రాఘవేంద్ర కాలనీలో దుర్గాదేవి లక్ష్మీ పూజలు...

నాగర్ కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో శరన్నవరాత్రి దుర్గా పూజలో భాగంగా శనివారం నాడు మహాలక్ష్మి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు శివశక్తి యూత్, మహా గౌరీ మహిళల ఆధ్వర్యంలో కాలనీవాసులు కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మంగమ్మ,హైమావతి, చంద్రకళ, వెంకటమ్మ, రత్నకుమారి, అరుణ, సరోజ, యామిని, కృష్ణవేణి, గాయత్రి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ మున్సిపాల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- **ఉత్సాహంగా పాల్గొన్న మున్సిపాల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,కమీషనర్ రామదుర్గా రెడ్డి**

దేవరకొండ,17అక్టోబర్ : దేవరకొండ

మున్సిపాల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని,పూలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది పూజలు చేశారు.ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణం అంతా బతుకమ్మ పాటలు,కోలాటాలతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ రామదుర్గా రెడ్డి, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపాల్ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, మున్సిపాల్ సిబ్బంది, తదితరులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

బీఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హోమంతాలపల్లి నాయకులు వడ్త్య రమేష్‌కు ఘన సత్కారం

- **శాలువాతో సన్మానించిన సర్పంచ్ బృందం**
- **చింతపల్లి మండలంలో బీఆర్ఎస్‌లో ఉత్సాహం**

-నియోజకవర్గ నాయకుడితో భేటీ హోమంతలపల్లి బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ కలయిక

చింతపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య : చింతపల్లి మండలం ఉమ్మతలపల్లి (హోమంతలపల్లి) బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మతలపల్లి సర్పంచ్ స్రవంతి రమేష్ ఆధ్వర్యంలోని బృందం వడ్త్య రమేష్‌ను కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. పార్టీ బలోపేతం, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో హోమంతలపల్లి సర్పంచ్ స్రవంతి రమేష్, ఉప సర్పంచ్ అల్వాల్ తదితర బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జపాన్‌లో సాయంత్రం సమయంలో ఆహార పదార్థాలపై రాయితీ.. ఎందుకో తెలుసా..?



జపాన్ పర్యటనకు వెళ్లే పర్యాటకులు ఆహారం కోసం చేసే ఖర్చును భారీగా తగ్గించుకోవచ్చని ఓ ట్రావెల్ ఇన్ఫ్లుయెన్సర్ వెల్లడించారు. అక్కడి సూపర్‌మార్కెట్లు, కన్వీనియన్స్ స్టోర్లలో సాయంత్రం వేళ తాజా ఆహార పదార్థాలపై భారీ రాయితీలు లభిస్తాయని తెలిపారు. సరైన సమయంలో కొనుగోలు చేస్తే కొన్ని పదార్థాలను 80 శాతం వరకు తక్కువ ధరకు పొందవచ్చని వివరించారు. జపాన్‌లో తాజా కూరగాయలు, చేపలతో తయారుచేసే ఆహారానికి ప్రాధాన్యం ఉండగా, ఈ పద్ధతి పర్యాటకులకు బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ప్రతి 20 నిమిషాలకు తగ్గే ధరలు..

స్వాతి, ప్రదీప్ అనే ట్రావెల్ ఇన్ఫ్లుయెన్సర్ల జంట జపాన్‌లోని ఓ సూపర్‌మార్కెట్‌ను సాయంత్రం వేళ సందర్శించి తమ అనుభవాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. మూడు రోజుల పాటు సరిపడే తాజా ఆహార పదార్థాల కోసం కేవలం రూ.1,400 మాత్రమే ఖర్చు చేసినట్లు వారు వెల్లడించారు. సాయంత్రం సమయంలో కొన్ని ఉత్పత్తుల ధరలు ప్రతి 20 నిమిషాలకు తగ్గుతాయని స్వాతి వివరించారు. దుకాణం మూసే సమయం దగ్గరపడే కొద్దీ మరింత రాయితీ లభిస్తుందనే ఆశతో వినియోగదారులు అక్కడ బారులు తీరుతారని తెలిపారు.

80 శాతం వరకు డిస్కౌంట్..

సుషీ, కూరగాయలతో కూడిన బెంటో భోజన పెట్టెలు, కేకులు వంటి వివిధ ఆహార పదార్థాలపై ఈ రాయితీలు ఉంటాయి. అదే రోజు తయారుచేసిన తాజా పదార్థాల ప్యాకెట్లపై ప్రత్యేక రాయితీ స్టిక్కర్లు అతికిస్తారు. సాధారణంగా మొదట 20 శాతం తగ్గింపుతో ప్రారంభమయ్యే రాయితీలు, ఆ తర్వాత 30 శాతం, 50 శాతానికి చేరి, దుకాణం మూసే సమయానికి కొన్ని ఉత్పత్తులపై 80 శాతం వరకు పెరుగుతాయి. మిగిలిపోయిన ఆహారాన్ని పారవేయడానికి అయ్యే ఖర్చు కంటే తక్కువ ధరకు విక్రయించడం సూపర్‌మార్కెట్లకు ప్రయోజనకరంగా ఉండడంతో ఈ విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలుస్తోంది.

స్టిక్కర్లను గమనించాలి..

జపాన్‌కు వెళ్లే పర్యాటకులు ఈ రాయితీలను గుర్తించేందుకు ప్యాకెట్లపై ఉండే స్టిక్కర్లను జాగ్రత్తగా పరిశీలించాలని స్వాతి సూచించారు. ముఖ్యంగా జపనీస్ భాషలో స్టిక్కర్‌లను గమనించాలని తెలిపారు. వాటి అర్థం సగం ధర అని, అలాంటి గుర్తులు కనిపిస్తే రాయితీ విభాగంలో ఉన్నట్లేనని వివరించారు. కొంతసేపు వేచి చూస్తే మరింత తగ్గింపు లభిస్తుందేమోనని స్థానికుల మాదిరిగానే వినియోగదారులు కూడా స్టిక్కర్లను పరిశీలిస్తూ కొనుగోళ్లు చేయవచ్చని ఆమె పేర్కొన్నారు.

తూర్పుపల్లిలో RK యువసైన్యం వాలీబాల్ టోర్నీ సందడి

రూ.30 వేల ప్రైజ్ మనీ అందజేసిన నేనావత్ కిషన్ నాయక్ చింతపల్లి జట్టు చాంపియన్

- **తూర్పుపల్లిలో ఘనంగా ముగిసిన వాలీబాల్ పోటీలు**
- **గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభకు వేదిక - తూర్పుపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్ క్రీడలు ఐక్యతకు, క్రమశిక్షణకు ప్రతీక - BRS నేత కిషన్ నాయక్**

తూర్పుపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య : తూర్పుపల్లి గ్రామంలో RK యువసైన్యం ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ క్రీడా పోటీల ముగింపు మరియు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి దీ=రా పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ నేనావత్ కిషన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఆయన సొంతంగా రూ.30,000 బహుమతి ప్రైజ్ మనీని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

టోర్నమెంట్ విజేతలు:

ప్రథమ బహుమతి - చింతపల్లి జట్టు

ద్వితీయ బహుమతి - తూర్పుపల్లి జట్టు

ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని, క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, యువతలో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. యువత ఆటల్లోనూ రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ యువతను ప్రోత్సహిస్తూ పోటీలను అద్భుతంగా నిర్వహించిన RK యువసైన్యం సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో RK యువసైన్యం సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, BRS పార్టీ నాయకులు, క్రీడాకారులు, గ్రామస్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

నిరంజన్ గారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

- **మృతురాలు శశికళ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే**

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య : దేవరకొండ పట్టణంలోని మొదటి వార్డుకు చెందిన రాపోలు నిరంజన్ గారి భార్య శశికళ గారు గత కొద్దిరోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకున్న దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు శనివారం వారి స్వగృహానికి వెళ్లి శశికళ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారి బాధలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, మహ్మద్ రాయిస్, పొన్నెబోయిన సైదులు, కొర్ర రాంసింగ్, కిన్నెర హరికృష్ణ, ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, మహ్మద్ ఉమేర్ తదితరులు పాల్గొన్నారు.

యువ భారతి కథ



పవిత్రమైన భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఉగ్రవాద మూకలు నిరంతరం దాడులకు తెగబడుతూనే ఉన్నాయి. భారతసైన్యం ఎప్పటికప్పుడు ఆ దాడులను ప్రతిఘటిస్తూనే ఉంది. ఇటీవల కాలంలో జరిగిన ఆపరేషన్ సింధూరే అందుకు సాక్ష్యం. ఈ నవలలోని కథ ఇదే కోణంలో కొనసాగుతుంది. పాకిస్థాన్ నుంచి 10 మంది ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడతారు. వారిలో ఏడుగురిని మన సైన్యం హతమార్చగా ముగ్గురు తప్పించుకుంటారు. ఆ సమయంలోనే జమ్ము నుంచి 20మంది విద్యార్థినులు శ్రీనగర్‌కు ఓ బస్సులో బయలుదేరుతారు. ఆ బస్సులోనే మన కథానాయకి భారతి ఉంది. ఆమె తండ్రి ఆర్మీ అధికారి బలదేవ్ శర్మ. బస్సులో అమ్మాయి రక్షణ కోసం కమాండోలను సైతం పంపుతాడు శర్మ. సైన్యం నుంచి తప్పించుకున్న ఆ ముగ్గురు తీవ్రవాదులు దాడికి దిగి బస్సును తమ అధీనంలోకి తీసుకుంటారు. భారతి ప్రాణాలకు తెగించి తనతో వచ్చిన వాళ్లందరిని కాపాడుతుంది. ఆ దాడిలో ఇద్దరు తీవ్రవాదులు మృతిచెందుతారు. మూడోవాడైన అక్బర్.. భారతిని కిడ్నాప్ చేసి తను అనుకున్న పనిని పూర్తి చేయాలనే పథకం వేస్తాడు. అయితే భారతి తెలివిగల అమ్మాయి. తన మాటలతో అక్బర్‌ను మామూలు మనిషిగా మార్చుతుంది. ఒక ముప్పై రోజులపాటు మనిషిగా బతికిచూడు అని హితబోధ చేస్తుంది. అతణ్ని జమ్ములోని తన ఇంటికి తీసుకొస్తుంది. తన ఇంట్లో ఉన్నది ఉగ్రవాది అబ్బర్ అని తెలిసి అతణ్ని పట్టుకునేందుకు శర్మ బయల్దేరుతాడు.

నీటి సంరక్షణ ప్రతి గ్రామం బాధ్యత.. ప్రతి నీటి చుక్క అమూల్యం!

- **నీటి ట్యాంకులు నిండిన వెంటనే మోటార్లు నిలిపివేసేలా చర్యలు**
- **ట్యాంకుల పరిశుభ్రత, నీటి నాణ్యతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ**
- **గ్రామస్థాయిలో నీటి వృథా నివారణకు ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
- **జలసిరి నుంచి జలశక్తి అభియాన్ వరకు.. నీటి సంరక్షణపై ప్రభుత్వ అవగాహన కార్యక్రమాలు**
- **ట్యాంకు నిండిన తర్వాత వృథాగా బయటకు ప్రవహిస్తున్న తాగునీరు**
- **ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలతో భూగర్భ జలాల పెంపునకు అవకాశం**

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 17 । చేవెళ్ల నియోజకవర్గం, రంగారెడ్డి జిల్లా : శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో తాగునీటి సరఫరా ట్యాంకు నిండిన తర్వాత కూడా నీరు పొంగిపొర్లుతూ బయటకు ప్రవహిస్తున్న దృశ్యాలు నీటి సంరక్షణపై మరోసారి ఆలోచించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తున్నాయి. ప్రజలకు అవసరమైన తాగునీరు ఇలా వృథాగా పోవడం ఆందోళన కలిగిస్తోంది. అయితే ట్యాంకులు నిండిన తర్వాత నీరు వృథాగా ప్రవహించడం ఒక్క టంగుటూరు గ్రామానికే పరిమితమైన సమస్య కాదు. రాష్ట్రంలోని అనేక గ్రామాలు, పట్టణాల్లో నీటి సరఫరా వ్యవస్థల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయి. నీరు జీవకోటికి ఆధారం. భవిష్యత్తులో నీటి కొరతను నివారించేందుకు జలసిరి, జల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలశక్తి అభియాన్-క్యాచ్ ది రెయిన్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలు కూడా నీటి వనరుల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, ప్రజలకు తాగునీటి సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నాయి. ఈ కార్యక్రమాల లక్ష్యాలు క్షేత్రస్థాయిలో ఫలించాలంటే ప్రతి గ్రామంలో నీటి సంరక్షణను నిరంతర బాధ్యతగా భావించాలి.

నీటి పొదుపుపై మండలవ్యాప్తంగా అవగాహన

సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరంపై శంకర్‌పల్లి మండల ఎంపీడీవో వి. ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల మండలంలోని వివిధ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలకు నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, భూగర్భ జలాల పెంపుపై అధికారులు సూచనలు చేశారు. కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ బలవంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఏపీవో నాగభూషణం మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, రైతులు తమ బోరుబావుల వద్ద బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. సంబంధిత పథకం కింద బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలకు రూ.30 వేల వరకు ఆర్థిక సహాయం అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు తమ పొలాల్లో ఫామ్ పాండ్లు, ఊటకుంటలు నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాల పెంపునకు సహకరించాలని పేర్కొన్నారు.

ట్యాంకులు నిండగానే మోటార్లు నిలిపివేయాలి

గ్రామాల్లో తాగునీటి ట్యాంకులు నిండినప్పుడు నీరు బయటకు పొంగిపోకుండా ముందస్తు సాంకేతిక ఏర్పాట్లు చేయాలి. నీటి మట్టాన్ని గుర్తించే ఆటోమేటిక్ సెన్సర్లు, ట్యాంకు నిండగానే మోటారును నిలిపివేసే ఆటోమేటిక్ కంట్రోల్ వ్యవస్థలు, ఫ్లోట్ వాల్వులు, అలారం పరికరాలు ఏర్పాటు చేయవచ్చు. ట్యాంకులో నీరు నిర్ణీత స్థాయికి చేరుకున్న వెంటనే సంబంధిత సిబ్బందికి మొబైల్ సందేశం ద్వారా సమాచారం అందే విధానాన్ని కూడా అమలు చేయాలి. టంగుటూరు గ్రామంలో తాగునీటి ట్యాంకులు నిండిన వెంటనే మోటార్లను నిలిపివేసేలా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ట్యాంకుల వద్ద నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు గమనించడం, పైపులైన్ల లీకేజీలను సకాలంలో గుర్తించి మరమ్మతులు చేపట్టడం ద్వారా నీటి వృథాను అరికట్టవచ్చు. ప్రతి గ్రామంలో పనిచేస్తున్న మోటార్లు, వాల్వులు, పైపులు, సెన్సర్లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో సంబంధిత సిబ్బంది క్రమం తప్పకుండా పరిశీలించాలి. ట్యాంకులు నిండే సమయాలను గమనించడం, మోటార్లను అవసరమైన సమయంలో నిలిపివేయడం, సాంకేతిక లోపాలు తలెత్తినప్పుడు వెంటనే మరమ్మతులు చేయించడం వంటి అంశాలపై స్పష్టమైన బాధ్యతలు ఉండాలి.

ట్యాంకుల పరిశుభ్రత, నీటి నాణ్యతపై దృష్టి

తాగునీటి పొదుపుతోపాటు నీటి నాణ్యత, ట్యాంకుల పరిశుభ్రతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలి. గ్రామాల్లోని ఓవర్‌హెడ్ ట్యాంకులు, భూస్థాయి నిల్వ ట్యాంకులను నిర్ణీత వ్యవధిలో శుభ్రం చేయాలి. సాధారణ నిర్వహణలో భాగంగా కనీసం నెలకు ఒకసారి ట్యాంకులను శుభ్రం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలి. నీటి నాణ్యత, ట్యాంకు పరిస్థితి, ప్రజారోగ్య శాఖ లేదా నీటి సరఫరా విభాగం సూచనలను బట్టి అవసరమైతే మరింత తరచుగా శుభ్రం చేయాలి. ట్యాంకులను శుభ్రం చేసే సమయంలో అడుగున పేరుకుపోయిన మట్టి, ఇతర మలినాలను తొలగించాలి. క్లోరిన్ వంటి క్రిమిసంహారక పదార్థాలను అధికారికంగా సూచించిన మోతాదులోనే వినియోగించాలి. నీటి శుద్ధికి ఉపయోగించే రసాయనాలను శిక్షణ పొందిన సిబ్బంది లేదా సంబంధిత నీటి నాణ్యత అధికారులు ఇచ్చిన సూచనల ప్రకారమే ఉపయోగించాలి. ట్యాంకు శుభ్రపరిచిన తేదీ, ఉపయోగించిన విధానం, నీటి నాణ్యత పరీక్ష వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలి. దీనివల్ల పారదర్శకత, బాధ్యత పెరుగుతాయి.

ప్రతి గ్రామంలో నీటి సంరక్షణకు కార్యాచరణ

ప్రతి గ్రామపంచాయతీలో నీటి సరఫరా, ట్యాంకుల పరిశుభ్రత, నీటి పొదుపుపై గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించాలి.

గ్రామపంచాయతీ పాలకవర్గం, నీటి సరఫరా సిబ్బంది, గ్రామ కమిటీలు, మహిళా సంఘాలు, యువత, ప్రజలు సమన్వయంతో పనిచేయాలి. నీటి ట్యాంకుల నిర్వహణకు బాధ్యులైన సిబ్బంది ప్రజలకు నీటి విలువను వివరిస్తూ సూచనలు అందించాలి. ట్యాంకుల శుభ్రత, మోటార్ల నిర్వహణ, నీటి వృథా నివారణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పాఠశాల విద్యార్థులు, మహిళా సంఘాలు, రైతులు, యువతను కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలి. నీటి సరఫరా సమస్యలు, మరమ్మతులు, ట్యాంకుల శుభ్రత, నీటి నాణ్యత పరీక్షలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు తెలియజేసే విధానం ప్రతి గ్రామంలో ఉండాలి. ఇళ్ల వద్ద కూడా నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి. అవసరం లేనప్పుడు కుళాయిలను మూసివేయడం, పైపుల లీకేజీలను వెంటనే సరిచేయించడం, అవసరానికి మించి నీటిని నిల్వ చేసి వృథా చేయకుండా చూడడం, వర్షపు నీటిని సాధ్యమైనంత వరకు నిల్వ చేసుకోవడం వంటి అలవాట్లను ప్రతి ఒక్కరూ పాటించాలి. బహిరంగ కుళాయిలు, పైపులైన్లు, నీటి నిల్వ ప్రాంతాల వద్ద నీరు వృథాగా ప్రవహిస్తుంటే వెంటనే సంబంధిత సిబ్బందికి సమాచారం అందించాలి. నీటి సంరక్షణ కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీలు, అధికారులు, గ్రామ కమిటీలు, ప్రతి పౌరుడు సమిష్టిగా బాధ్యత వహించాలి. టంగుటూరులో కనిపించిన నీటి వృథా పరిస్థితిని ఒక ఉదాహరణగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నీటి ట్యాంకుల నిర్వహణ, పరిశుభ్రత, సాంకేతిక పర్యవేక్షణపై అవగాహన పెంపొందించాలి. జిల్లా కలెక్టర్లు, గ్రామీణ నీటి సరఫరా విభాగాలు, పంచాయతీరాజ్ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో గ్రామాలవారీగా నీటి సంరక్షణకు అవసరమైన మార్గదర్శకాలు, సాంకేతిక పరికరాలు, శిక్షణ, నిర్వహణ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలి. నేడు ప్రతి నీటి చుక్కను కాపాడుకుంటేనే రేపటి తరాలకు నీటి భద్రతను అందించగలం. నీటిని పొదుపుగా వినియోగిద్దాం.. నీటి వనరులను సంరక్షిద్దాం.. ప్రతి గ్రామాన్ని నీటి సంరక్షణలో ఆదర్శంగా తీర్చిదిద్దుదాం.

ఘనంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి తృతీయ నవరాత్రి ఉత్సవాలు

- **లాల్‌దర్వాజా గౌలిపురలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త**
- **భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు.. ఆర్యవైశ్య ప్రముఖులకు ఘన సన్మానం**
- **ఆధ్యాత్మికత, ఐక్యత, సేవాభావంతో సమాజ అభ్యున్నతికి కృషి చేయాలి**

రంగా రెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన : ఆధ్యాత్మికత, భక్తిభావం, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలు హైదరాబాద్ పాతబస్తీలోని లాల్‌దర్వాజా గౌలిపుర ప్రాంతంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. లాల్‌దర్వాజా గౌలిపుర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి తృతీయ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. దేవాలయ ప్రాంగణంలో భక్తిమయ వాతావరణం నెలకొనగా, అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. వేదమంత్రాలు, సంప్రదాయ పూజా విధానాల మధ్య నిర్వహించిన కార్యక్రమాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని, సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని భక్తులు ప్రార్థించారు.

ముఖ్య అతిథిగా అమరవాది లక్ష్మీనారాయణ గుప్త

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త ఈ నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనడం ప్రత్యేకతను సంతరించుకుంది. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, ప్రముఖులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

దేవాలయాల్లో నిర్వహించే ఉత్సవాలు భక్తులందరినీ ఒకచోట చేర్చి పరస్పర అనుబంధాలను బలోపేతం చేస్తాయని, సేవాభావం, సామాజిక బాధ్యతను గుర్తుచేస్తాయని అభిప్రాయపడ్డారు. నవరాత్రి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు సమాజంలోని యువతకు మన సంస్కృతి పట్ల అవగాహన కల్పించవచ్చని తెలిపారు. భక్తితో పాటు మానవత్వం, పరస్పర సహకారం, సేవా దృక్పథాన్ని అలవర్చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు.

ఆర్యవైశ్య ప్రముఖుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు అర్థం లక్ష్మయ్య గుప్త, సూరిశెట్టి శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు అల్లాడి నాగభూషణం గుప్త, కాశెట్టి పాండు గుప్త, పోకల రాధాకృష్ణ పాల్గొన్నారు. ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని నాయకులు అభిప్రాయపడ్డారు. సంప్రదాయాలను కాపాడుకుంటూనే విద్య, సేవ, సామాజిక అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందేందుకు పరస్పర సహకారం అవసరమని తెలిపారు.

ఆర్యవైశ్య ప్రముఖులకు ఘన సన్మానం

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఆర్యవైశ్య ప్రముఖులను లాల్‌దర్వాజా గౌలిపుర ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సంఘం మాజీ అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్ గుప్త, అధ్యక్షుడు శ్రీరాం కోటయ్య గుప్త, తక్షణ మాజీ అధ్యక్షుడు శ్రీధర మల్లికార్జున్ గుప్త, మాజీ అధ్యక్షుడు కొర్వి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గుబ్బ శ్రీనివాస్, ప్రజాసంబంధాల అధికారి ఉదయ్ భాస్కర్, చంద్ర మోహన్ తదితరులు ప్రముఖులను సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖులకు గౌరవపూర్వకంగా సన్మానం చేసి, వారి రాక పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సంఘాల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని, సమాజ అభ్యున్నతి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సంఘాల అభివృద్ధికి, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తున్న నాయకులను గౌరవించడం మంచి సంప్రదాయమని పలువురు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నాయకుల మధ్య పరస్పర అనుబంధాలను పెంపొందించడంతోపాటు యువతకు సేవా స్ఫూర్తిని అందిస్తాయని అభిప్రాయపడ్డారు.

వాసవీ మాత ఆరాధనలో ఆధ్యాత్మిక సందడి

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలకు ఆర్యవైశ్య సమాజంలో విశిష్టమైన ప్రాధాన్యం ఉంది. భక్తులు అమ్మవారిని ఆరాధిస్తూ కుటుంబాల క్షేమం, ప్రజల ఆరోగ్యం, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రార్థనలు చేస్తారు. నవరాత్రి వేడుకలు భక్తిభావాన్ని పెంపొందించడంతోపాటు సంప్రదాయాల పట్ల గౌరవాన్ని చాటుతాయి. లాల్‌దర్వాజా గౌలిపురలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తున్నాయి. ఉదయం జరిగిన పూజా కార్యక్రమంలో ప్రముఖులు, సంఘం ప్రతినిధులు పాల్గొనడంతో ఉత్సవాలకు మరింత ప్రత్యేకత ఏర్పడింది. మహిళలు, భక్తులు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తూ అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, కుటుంబాల్లో సౌభాగ్యం నెలకొనాలని, విద్యార్థులు విద్యలో రాణించాలని, యువతకు ఉపాధి అవకాశాలు లభించాలని, సమాజంలోని నిరుపేదలకు అండగా నిలిచే సేవా కార్యక్రమాలు విస్తరించాలని భక్తులు ఆకాంక్షించారు.

సమాజ ఐక్యతే అభివృద్ధికి బాట

సమాజంలోని ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, ఐక్యతతో ముందుకు సాగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు విద్య, వైద్యం, పేదలకు సహాయం, యువతకు మార్గదర్శనం వంటి సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఆర్యవైశ్య సంఘాలు సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో తమ వంతు పాత్ర పోషిస్తూ సమాజంలోని ప్రజలను ఒక వేదికపైకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. సంప్రదాయాలను పరిరక్షించడంతోపాటు సమాజంలో మానవీయ విలువలు, సేవాభావం, పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. "భక్తి మనసుకు ప్రశాంతతను అందిస్తుంది.. సంప్రదాయం మన సంస్కృతికి పునాది.. ఐక్యత సమాజానికి బలం.. సేవాభావం అభివృద్ధికి మార్గం. వాసవీ మాత ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలి.. సమాజంలో సౌభ్రాతృత్వం, సేవాభావం మరింత బలోపేతం కావాలి." లాల్‌దర్వాజా గౌలిపుర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి తృతీయ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ముఖ్య అతిథి అమరవాది లక్ష్మీనారాయణ గుప్తతోపాటు అర్థం లక్ష్మయ్య గుప్త, సూరిశెట్టి శ్రీనివాస్, అల్లాడి నాగభూషణం గుప్త, కాశెట్టి పాండు గుప్త, పోకల రాధాకృష్ణ పాల్గొన్నారు. అలాగే సరాబు లక్ష్మణ్ గుప్త, శ్రీరాం కోటయ్య గుప్త, శ్రీధర మల్లికార్జున్ గుప్త, కొర్వి వెంకటేష్, గుబ్బ శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, చంద్ర మోహన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని ప్రముఖులను సన్మానించారు.

గుండ్లపల్లిలో RTIAS నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- **నూతన కమిటీ సభ్యులకు నియామక ఉత్తర్వులు అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్**

దేవరకొండ,17అక్టోబర్: నాగర్‌కర్నూల్ జిల్లాలో సమాచార హక్కు చట్టం-2005పై ప్రజలకు అవగాహన కల్పించడం, పారదర్శక పాలనను ప్రోత్సహించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి లక్ష్యాలతో రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టివిస్ట్ సొసైటీ (RTIAS) ఆధ్వర్యంలో గుండ్లపల్లి (డిండి ప్రాజెక్టు) ఐబీ గెస్ట్‌హౌస్‌లో జిల్లా నూతన కమిటీ సభ్యుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన RTIAS రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ నూతన కమిటీ సభ్యులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం-2005 ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న హక్కులపై అవగాహన కల్పిస్తూ, చట్టపరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలని సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో RTIAS రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎం.డి. జిలానీ పాల్గొన్నారు. నూతనంగా నియామక ఉత్తర్వులు స్వీకరించిన నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి.

జిల్లా అధ్యక్షులు: కటికర్ల లింగమయ్య
జిల్లా ఉపాధ్యక్షులు: దర్శ రామకృష్ణ
జిల్లా ప్రచార కార్యదర్శి: కొంపల్లి వేణుగోపాల్
అచ్చంపేట నియోజకవర్గ అధ్యక్షులు: భాషమోని సత్యనారాయణ
అచ్చంపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు: కొత్త కిరణ్ కుమార్
నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి: సంతోష్
నియోజకవర్గ కార్యదర్శి: దొడ్ల పరమేష్ యాదవ్
నియోజకవర్గ కార్యదర్శి: చంద్రశేఖర్

ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ, సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. ప్రజలకు చట్టబద్ధమైన మార్గాల్లో సమాచారాన్ని పొందడంలో అవగాహన కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో RTIAS ప్రతినిధులు, జిల్లా మరియు నియోజకవర్గ కమిటీ సభ్యులు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

వేగంగా ప్రాచుర్యం పొందుతున్న ప్లయోమెట్రిక్స్ వ్యాయామం.. అంటే ఏమిటి.. ఏం చేయాలి..?



శారీరక దృఢత్వాన్ని పెంచుకోవాలనుకునే వారిలో ప్లయోమెట్రిక్స్, హై ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ (హెచ్‌ఐఐటీ) వ్యాయామాలు బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. ఈ రెండు పద్ధతుల్లోనూ అధిక శ్రమ అవసరమవుతుంది. అయితే, ఇవి ఒకే రకమైన వ్యాయామాలు కావు. ప్లయోమెట్రిక్స్‌లో కండరాలు తక్కువ సమయంలో ఎక్కువ శక్తిని ఉత్పత్తి చేసేలా వేగవంతమైన, పేలుడు స్వభావం కలిగిన కదలికలు చేస్తారు. హెచ్‌ఐఐటీలో మాత్రం కొద్దిసేపు అధిక తీవ్రతతో వ్యాయామం చేసి, ఆ తర్వాత విశ్రాంతి లేదా తక్కువ తీవ్రతతో కూడిన కదలికలు చేస్తారు. వ్యక్తి వయసు, శారీరక సామర్థ్యం, వ్యాయామ అనుభవాన్ని బట్టి ఈ రెండింటిని ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఏం చేయాలి..

ప్లయోమెట్రిక్స్‌లో బాక్స్ జంప్స్, స్క్వాట్ జంప్స్, ముందుకు దూకడం, గెంతులు, జంపింగ్ లంజెస్, ఔషధ బంతిని వేగంగా విసరడం వంటి వ్యాయామాలు ఉంటాయి. ఇవి కండరాల శక్తి, వేగం, దూకే సామర్థ్యం, దిశను వేగంగా మార్చుకునే నైపుణ్యాన్ని మెరుగుపరచడంలో ఉపయోగపడతాయి. ముఖ్యంగా క్రీడాకారులకు ఈ వ్యాయామాలు ప్రయోజనకరంగా ఉంటాయి. మరోవైపు, హెచ్‌ఐఐటీ అనేది ఒక నిర్దిష్ట వ్యాయామం కాదు.. వ్యాయామాన్ని చేసే విధానం. ఉదాహరణకు, 30 సెకన్ల పాటు వేగంగా సైక్లింగ్ చేసి, మరో 30 సెకన్లు నెమ్మదిగా సైక్లింగ్ చేయడం హెచ్‌ఐఐటీకి ఉదాహరణ. ఇందులో పరుగు, సైక్లింగ్, రోయింగ్, శరీర బరువుతో చేసే వ్యాయామాలను చేర్చవచ్చు. ప్లయోమెట్రిక్స్ వ్యాయామాలను కూడా హెచ్‌ఐఐటీ విధానంలో చేయవచ్చు.

హెచ్‌ఐఐటీ ప్రయోజనం ఎంత..

కేలరీలను ఖర్చు చేసే విషయంలో హెచ్‌ఐఐటీ సాధారణంగా ఎక్కువ ప్రయోజనం అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, కేవలం కేలరీలను తగ్గించుకోవడమే లక్ష్యంగా ఈ వ్యాయామాలను ఎంచుకోకూడదని సూచిస్తున్నారు. శరీర బలం, గుండె ఆరోగ్యం, కదలికల నాణ్యత, వేగం, శక్తి, మొత్తం శారీరక సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొంటున్నారు. ముఖ్యంగా వ్యాయామం కొత్తగా ప్రారంభించేవారు, వృద్ధులు ముందుగా సరైన పద్ధతిలో కదలికలు చేయడం నేర్చుకోవాలి. స్క్వాట్స్, లంజెస్, చేతులతో చేసే తోసే వ్యాయామాలు, లాగే వ్యాయామాలు, సాధారణ శరీర బరువు వ్యాయామాలు, నడక వంటి వాటితో శారీరక సామర్థ్యానికి పునాది వేసుకోవాలి. తగిన బలం, సమన్వయం, కదలికలపై నియంత్రణ లేకుండా అధిక ప్రభావం కలిగించే జంపింగ్ వ్యాయామాలు చేస్తే కండరాలు, కీళ్లు, ఇతర కణజాలాలపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంటుంది.

సామర్థ్యానికి అనుగుణంగా..

ప్రారంభకులకు హెచ్‌ఐఐటీని వారి సామర్థ్యానికి అనుగుణంగా మార్చుకోవడం సాధ్యమవుతుంది. వేగంగా నడవడం, సైక్లింగ్, నియంత్రిత శరీర బరువు వ్యాయామాలతో తక్కువ ప్రభావం కలిగిన విధానంలో ప్రారంభించవచ్చు. ప్లయోమెట్రిక్స్‌ను మాత్రం ముందుగా బలం, సమన్వయం, సరైన కదలికలపై పట్టు సాధించిన తర్వాత క్రమంగా చేర్చుకోవాలి. శిక్షణ పొందిన క్రీడాకారులు హెచ్‌ఐఐటీతో పాటు జంప్స్, గెంతులు వంటి ప్లయోమెట్రిక్ వ్యాయామాలు చేయవచ్చు. అయితే, అలసట పెరిగినప్పుడు దూకిన తర్వాత నేలపై సరిగ్గా దిగలేకపోవడం వల్ల గాయాల ప్రమాదం ఉంటుంది. అందువల్ల వేగం, వ్యాయామ తీవ్రత, పునరావృతాల సంఖ్యను ఒక్కసారిగా పెంచకూడదు.

ఆహారాన్ని ఎక్కువగా తింటూనే బరువును తగ్గించుకోవచ్చా..

అది సాధ్యపడుతుందా.. ఎలా..?



39 ఏళ్ల వయస్సున్న ముగ్గురు పిల్లల తల్లి, సామాజిక మాధ్యమాల ప్రభావశీలి ఎరిన్ స్టాన్జిక్ తన జీవసంబంధ వయసు 22 ఏళ్లుగా ఉందని వెల్లడించారు.

ఎలాంటి ఆహారం తీసుకోవాలి..

అధిక పరిమాణం, తక్కువ కేలరీల ఆహార విధానంలో కడుపు నిండేలా ఎక్కువ మోతాదులో ఆహారం తీసుకుంటూనే శరీరానికి అందే కేలరీలను నియంత్రిస్తారు. నీరు, పీచు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, కొవ్వు తక్కువగా ఉండే ప్రోటీన్ పదార్థాలకు ఇందులో ప్రాధాన్యం ఇస్తారు. ఇలాంటి ఆహారం ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగించి ఆకలి, ఆహారం తినాలనే కోరికలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దీంతో భోజన పరిమాణాన్ని బాగా తగ్గించకుండానే బరువు నియంత్రణకు ప్రయత్నించవచ్చు. అయితే, ఆహారంలో పోషక విలువలు సమతుల్యంగా ఉండేలా చూసుకోవడం కూడా అవసరం.

ఇవి ముఖ్యం..

ఆహారంలో అరటిపండ్లు, బెర్రీలు, ఉల్లిపాయలు, వెల్లుల్లి, చిలగడదుంపలు, అవకాడోలు, ఆకుకూరలు, క్యాబేజీ కుటుంబానికి చెందిన కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలతో తయారైన చపాతీలు, ఓట్స్, నల్ల బీన్స్, శనగలు, ఎర్ర కందిపప్పు, క్వినోవా, చియా గింజలు, వాల్‌నట్స్, హమ్మస్, సోయా పాలు, టోఫు, టెంపే వంటి పదార్థాలను చేర్చినట్లు తెలిపారు. అలాగే, ప్యాకెట్లలో లభించే శుద్ధి చేసిన ఆహార పదార్థాలను దాదాపుగా పూర్తిగా మానేయాలి.

వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా..

బరువు తగ్గాలంటే శరీరం ఖర్చు చేసే కేలరీల కంటే తక్కువ కేలరీలు ఆహారం తీసుకోవాలి. బరువు తగ్గిన తర్వాత దాన్ని కొనసాగించడానికి కూడా ఈ ఆహార విధానం సులభంగా ఉపయోగపడుతుంది. ఈ విధానం సులభంగా పాటించగలిగేలా, ఆహ్లాదకరంగా ఉండటంతోపాటు ఫలితాలను అందిస్తుంది. అయితే, జీవసంబంధ వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు, శరీరంలోని కణాలు, కణజాలాలు, అవయవాల పనితీరును సూచించే అంచనా. వ్యక్తుల అవసరాలు వేర్వేరుగా ఉంటాయి కాబట్టి బరువు తగ్గాలనుకునేవారు తమ ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా సమతుల్య ఆహారాన్ని ఎంచుకోవడం మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

మీకు ఫ్యాటీ లివర్ సమస్య ఉందా.. అయితే ఈ పండ్లు తప్పక తినాలి..!

ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య ఈమధ్య కాలంలో పెరుగుతున్నది.

చాలామందిలో ఈ సమస్య ఉన్నా స్వల్ప లక్షణాలతో గుర్తించలేకపోతారు. అయితే గుర్తించేసరికి సమస్య ముదిరి కాలేయం దెబ్బతినడం మొదలవుతుంది. అధిక కొవ్వులు ఉండే ఆహారం

అవకాడోలు

వీటిలో ఆరోగ్యకరమైన ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. దాంతోపాటు మన కాలేయం సమర్థవంతంగా పనిచేసేందుకు, శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించేందుకు తోడ్పడే రసాయన సమ్మేళనాలు కూడా వీటిలో ఎక్కువ. ఇవి కాలేయ కణాలు దెబ్బతినకుండా కాపాడుతాయని నిపుణులు చెబుతున్నారు.

పొప్పడిపండ్లు

వీటిలో అద్భుతమైన జీర్ణ సంబంధిత ఎంజైములు ఉంటాయి. ఈ ఎంజైములు జీర్ణశక్తిని పెంచడంతోపాటు కాలేయాన్ని రక్షిస్తాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో విష పదార్థాలను తొలగించడంలో, పోషకాలను శరీరం బాగా సంగ్రహించడంలో పొప్పడిపండు బాగా పనిచేస్తుందని అంటున్నారు.

దానిమ్మ

దానిమ్మలో పాలిఫెనాల్స్‌గా పిలిచే రసాయన సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కాలేయం దెబ్బతినకుండా కాపాడుతాయి. కాలేయం చుట్టూ కొవ్వు చేరకుండా అడ్డుకుంటాయి. మొత్తం శరీర ఆరోగ్యానికి కూడా బాగా తోడ్పడుతాయని నిపుణులు పేర్కొంటున్నారు.

నారింజ, బత్తాయి, నిమ్మ

నిమ్మజాతి పండ్లలో విటమిన్ సి ఎక్కువ. విటమిన్ సి శరీరంలో విష పదార్థాలను బయటికి పంపడంలో కాలేయానికి తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తుందని, దీనివల్ల కాలేయం సమర్థంగా పనిచేస్తుందని అంటున్నారు.

పుచ్చపండు

పుచ్చపండ్లలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. కాలేయం నుంచి విష పదార్థాలను బయటికి పంపించి, సమర్థవంతంగా పనిచేసేందుకు ఇవి తోడ్పడతాయి.

ఆకలి లేని లోకం ఎప్పుడు?

(అక్టోబర్17 నుండి 23 వరకు అంతర్జాతీయ పేదరిక నిర్మూలన వారోత్సవాల సందర్భంగా రాసిన కవిత)

రెక్కాడితే గానీ డొక్కాడని
బతుకులు
కన్నీటి సముద్రంలో
మునిగేటి పడవలు
కూటి కోసం గుండెలు బాదుకునే
రోధనలు ఎన్నాళ్ళు దైన్యం ?
ఎన్నాళ్ళు ఈగాయాలు ?
పేదరికమా నువ్వు తగ్గేది ఎప్పుడు?

అంబరాన్నంటే భవనాల నీడన
అన్నంలేక అలమటించే మురికివాడలు కడుపు
ఆకలితో ఏడ్చే పసిపిల్లల కళ్ళు
చెమట చుక్కలనే నమ్ముకున్న
బతుకులు మానవత్వంమా నీవు
మేలుకునేది ఎప్పుడూ?

ఆకలి లేని లోకం వైపు
అడుగులు వేయాలి
పేదరికంపై అందరం కలిసి
పోరాడాలి
సాయం చేసే చేతులు
సమానత్వాన్ని తేవాలి
నిరుపేద ముఖంలో
చిరునవ్వులు పూయాలి.
ఆ రోజే ఈ దినోత్సవానికి
సార్థకత అప్పుడే నిజమైన
లోక కళ్యాణ ఘనత

నౌరోజీ ఆశించిన స్వరాజ్యం
కేవలం రాజకీయ
స్వాతంత్రంమాత్రమే కాదు.
అది ఆర్థిక స్వాతంత్రం కూడా.

అమర్త్యసేన్ చెప్పినట్లు ప్రజలకు
విద్య ఆరోగ్యాలు అందిస్తూ నౌరేజీ
కలలుగన్న దేశ సంపద దేశ
ప్రజలకి దక్కేలా చేసినప్పుడే
నిజమైన ప్రగతి .

అప్పుడే భారతదేశం ప్రగతి
పథంలో పయనిస్తుంది.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
బెస్ట్ ఎకనామిస్ట్ అవార్డ్ గ్రహీత
బెస్ట్ టీచర్ అవార్డ్ గ్రహీత
రచయిత కాలమిస్ట్
(గ్రామం) కళ్లేపెళ్లి (మండలం) బెజ్జంకి (జిల్లా) సిద్ధిపేట 9440245771

సద్దుల పొద్దు.. పూల సద్దు!

బతుకమ్మ సంబురం పతాక ఘట్టానికి చేరింది. సద్దుల పొద్దు నాడు.. పూల సద్దు అంబరాన్ని తాకింది. పల్లెలన్నీ అడవిపూల తోటలయ్యాయి. పొద్దు గూకే వేళకు సద్దుల రాగం మిన్నంటుతుంది. ఆ ముచ్చటలో భాగమయ్యేందుకు పడతులంతా పెద్ద బతుకమ్మలను ఎత్తుకొని.. వడివడిగా కదులుతూ, కలివిడిగా మెదులుతున్నట్టు లేదూ ఈ దృశ్యం. మహబూబాబాద్‌లో క్లిక్కుమన్న ఈ చిత్తరువు... చిత్తు చిత్తుల బొమ్మ... శివుడి ముద్దుల బతుకమ్మ వేడుకకు అద్దం పడుతున్నట్టుగా ఉంది కదూ!

- వీరగోని రజనీకాంత్ గౌడ్

ముంబై ఇండియన్స్‌కు మహేల జయవర్ధనే గుడ్‌బై!

- పదేళ్ల అనుబంధానికి తెర.. మూడు ఐపీఎల్ టైటిళ్లు అందించిన కోచ్

ముంబై, అక్టోబర్ 17: ఐపీఎల్‌లో ఐదుసార్లు విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ జట్టుకు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ జట్టు ప్రధాన కోచ్ మహేల జయవర్ధనే తన బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఈ విషయాన్ని ముంబై ఇండియన్స్ యాజమాన్యం శనివారం అధికారికంగా ప్రకటించింది. దీంతో జట్టుతో ఆయనకు ఉన్న సుదీర్ఘ అనుబంధానికి ముగింపు పలికినట్లయింది.జయవర్ధనే 2017 నుంచి 2022 వరకు తొలిసారి ప్రధాన కోచ్‌గా వ్యవహరించారు. ఆయన మార్గదర్శకత్వంలో ముంబై ఇండియన్స్ 2017, 2019, 2020 సంవత్సరాల్లో ఐపీఎల్ టైటిళ్లను గెలుచుకుంది. అనంతరం ఇతర బాధ్యతలు నిర్వహించిన ఆయన, 2025 సీజన్‌కు ముందు మళ్లీ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే 2025లో నాలుగో స్థానంతో సరిపెట్టుకున్న ముంబై జట్టు, 2026 సీజన్‌లో తొమ్మిదో స్థానానికి పడిపోయింది.తన ప్రయాణానికి ముగింపు పలుకుతూ జయవర్ధనే, జట్టుతో కలిసి సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచిన నీతా అంబానీ, ఆకాష్ అంబానీలకు, ఆటగాళ్లకు, సహాయక సిబ్బందికి, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న సీజన్లలో ముంబై ఇండియన్స్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

'ఇప్పటికీ నమ్మకం ఉంది'.. వైభవ్ సూర్యవంశీ ఆసక్తికర సందేశం!

జట్టులో చోటు కోసం యువ సంచలనం ఎదురుచూపులు

అవకాశాలు రాకున్నా ఆత్మవిశ్వాసం కోల్పోని యువ ఆటగాడు.. అభిమానుల్లో ఆసక్తి

క్రీడా విభాగం: భారత క్రికెట్‌లో యువ సంచలనంగా గుర్తింపు పొందిన వైభవ్ సూర్యవంశీ మరోసారి వార్తల్లో నిలిచాడు. తన సామాజిక మాధ్యమ ఖాతాలో 'స్టిల్ బిలీవింగ్' (ఇప్పటికీ నమ్మకం ఉంది) అంటూ చేసిన పోస్ట్ క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. జట్టులో తనకు అవకాశం దక్కుతుందనే ఆశతో ఎదురుచూస్తున్న ఈ యువ ఆటగాడి సందేశంపై అభిమానులు చర్చించుకుంటున్నారు.చిన్న వయసులోనే తన బ్యాటింగ్ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న వైభవ్ సూర్యవంశీ, భవిష్యత్తులో భారత క్రికెట్‌లో కీలక ఆటగాడిగా ఎదుగుతాడనే అంచనాలు ఉన్నాయి. దూకుడైన బ్యాటింగ్, వేగంగా పరుగులు సాధించే సామర్థ్యంతో అతడు క్రికెట్ వర్గాల దృష్టిని ఆకర్షించాడు. అయితే ప్రతిభ ఉన్నప్పటికీ జట్టులో స్థానం సంపాదించడం, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఆటగాడికీ కీలకమే.ప్రస్తుతం జట్టు ఎంపికలో చోటు దక్కకపోవడం వైభవ్‌కు ఎదురుచూపులను పెంచింది. ఈ నేపథ్యంలో అతడు చేసిన 'ఇప్పటికీ నమ్మకం ఉంది' అనే సందేశం ఆసక్తికరంగా మారింది. అవకాశాలు ఆలస్యమైనా తనపై తనకు నమ్మకం ఉంచుకోవాలనే భావన ఈ మాటల్లో కనిపిస్తోంది. అయితే ఈ పోస్ట్‌ను జట్టు ఎంపికపై అతడి అసంతృప్తిగా భావించడానికి స్పష్టమైన ఆధారాలు లేవు.

ప్రతిభకు తగిన అవకాశం దక్కేనా?

క్రికెట్‌లో యువ ఆటగాళ్లకు అవకాశాలు రావడం ఎంత ముఖ్యమో, ఆ అవకాశాలను అందిపుచ్చుకోవడం కూడా అంతే ముఖ్యం. జట్టులో ఇప్పటికే స్థిరపడిన ఆటగాళ్లు ఉండటంతో కొత్తవారికి చోటు కల్పించే విషయంలో జట్టు యాజమాన్యం, కోచ్‌లు పలు అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఆటగాడి ప్రస్తుత ఫామ్, జట్టు అవసరాలు, ప్రత్యర్థి జట్టు బలాబలాలు వంటి అంశాలు తుది జట్టు ఎంపికలో ప్రభావం చూపుతాయి.వైభవ్ సూర్యవంశీ విషయంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అతడికి అవకాశం దక్కితే తన ప్రతిభను నిరూపించుకునే అవకాశం ఉంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. మరోవైపు, జట్టు సమతూకాన్ని దృష్టిలో ఉంచుకుని ఎంపికలు చేయాల్సి ఉంటుందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తుంటారు.

అభిమానుల్లో పెరుగుతున్న ఆసక్తి

వైభవ్ చేసిన చిన్న సందేశం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటన్నది స్పష్టంగా తెలియకపోయినా, అతడి భవిష్యత్తుపై అభిమానుల్లో ఆసక్తి మాత్రం పెరిగింది. యువ ఆటగాళ్ల ప్రయాణంలో ఒడిదుడుకులు సహజమని, ఓర్పు, సాధన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయాలు సాధించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రతిభకు గుర్తింపు రావడానికి కొన్నిసార్లు సమయం పట్టవచ్చు. అలాంటి సందర్భాల్లో నిరాశకు లోనుకాకుండా కష్టపడటం ఆటగాళ్లకు ఎంతో అవసరం. వైభవ్ సూర్యవంశీ కూడా తన ఆటపై దృష్టి సారించి, భవిష్యత్తులో లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటాడని అభిమానులు ఆశిస్తున్నారు.

హాంకాంగ్ క్రికెట్ పోటీల నుంచి భువనేశ్వర్ కుమార్ తప్పుకోలు

- **భారత జట్టు సారథిగా కృనాల్ పాండ్యా**
- **భువనేశ్వర్ స్థానంలో కుల్వంత్ ఖేజ్రోలియా**

క్రీడా విభాగం: హాంకాంగ్ సిక్సెస్ క్రికెట్ పోటీలకు ముందు భారత జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. తొలుత జట్టుకు సారథిగా ఎంపికైన అనుభవజ్ఞుడైన వేగ బౌలర్ భువనేశ్వర్ కుమార్ ఈ పోటీల నుంచి తప్పుకున్నాడు. భారత జాతీయ జట్టుకు ఎంపిక కావడంతో న్యూజిలాండ్ పర్యటనలో పాల్గొనాల్సి ఉండటమే ఇందుకు కారణం. దీంతో అతడి స్థానంలో కృనాల్ పాండ్యాకు భారత జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించారు. భువనేశ్వర్ స్థానంలో వేగ బౌలర్ కుల్వంత్ ఖేజ్రోలియాకు జట్టులో చోటు కల్పించారు.

జాతీయ జట్టుకు ఎంపిక కావడంతోనే..

అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు హాంకాంగ్‌లో ఈ పోటీలు జరగనున్నాయి. తొలుత ఈ పోటీల కోసం ప్రకటించిన భారత జట్టుకు భువనేశ్వర్ కుమార్‌ను సారథిగా ఎంపిక చేశారు. అయితే న్యూజిలాండ్‌తో జరిగే అంతర్జాతీయ పొట్టి క్రికెట్ పోటీలకు భారత జట్టులో అతడికి చోటు దక్కింది. దీంతో రెండు పోటీల్లో పాల్గొనడం సాధ్యం కాకపోవడంతో హాంకాంగ్ సిక్సెస్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.

కృనాల్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు

భువనేశ్వర్ తప్పుకోవడంతో భారత జట్టు నాయకత్వ బాధ్యతలను ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యాకు అప్పగించారు. దేశవాళీ క్రికెట్‌తో పాటు భారత క్రికెట్ పోటీల్లోనూ అనుభవం ఉన్న కృనాల్ నాయకత్వంలో భారత జట్టు బరిలోకి దిగనుంది. తక్కువ ఓవర్లలోనే ఫలితం తేలే ఈ పోటీల్లో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించడం కీలకం కానుంది.

భారత జట్టు ఇదే..

కృనాల్ పాండ్యా సారథ్యంలో భారత జట్టులో కుల్వంత్ ఖేజ్రోలియా, శశాంక్ సింగ్, రాహుల్ తెవాటియా, నితీశ్ రాణా, రాహుల్ త్రిపాఠి, టీ. నటరాజన్ ఉన్నారు. భువనేశ్వర్ స్థానంలో వచ్చిన కుల్వంత్ ఖేజ్రోలియా వేగ బౌలింగ్ విభాగంలో జట్టుకు అదనపు బలంగా నిలవనున్నాడు. ఈ పోటీల్లో ఒక్కో జట్టు తరఫున ఆరుగురు ఆటగాళ్లు మాత్రమే మైదానంలో ఉంటారు. ఒక్కో ఇన్నింగ్స్‌లో ఆరు ఓవర్ల ఆట మాత్రమే ఉండటంతో బ్యాటర్లు ఆరంభం నుంచే దూకుడుగా ఆడాల్సి ఉంటుంది.

భారత జట్టుపై అంచనాలు

హాంకాంగ్ సిక్సెస్ పోటీల్లో భారత జట్టు మెరుగైన ప్రదర్శన చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు. అనుభవజ్ఞులైన ఆటగాళ్లు, దూకుడైన బ్యాటర్లతో కూడిన జట్టు ఈసారి బరిలోకి దిగుతోంది. సారథ్య మార్పు నేపథ్యంలో కృనాల్ పాండ్యా జట్టును ఎలా నడిపిస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. అక్టోబర్ 30న ప్రారంభం కానున్న ఈ పోటీల్లో భారత ఆటగాళ్లు ఏ మేరకు రాణిస్తారో చూడాలి.

భారత్ - వెస్టిండీస్ చివరి పోరుపై వర్షం నీడ!

- నిర్ణయాత్మక పోరుకు వరుణుడి ఆటంకం.. అభిమానుల్లో ఉత్కంఠ

బెంగళూరు: భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరగనున్న ఐదో, చివరి ట్వంటీ-20 క్రికెట్ పోరుపై వర్షం ముప్పు పొంచి ఉంది. ఐదు మ్యాచ్‌ల పోటీలో ఇరు జట్లు రెండేసి విజయాలతో సమంగా నిలవడంతో చివరి పోరు కీలకంగా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు పోటీల శ్రేణిని సొంతం చేసుకోనుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అయితే వాతావరణం అనుకూలించకపోతే ఇరు జట్ల విజయావకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉంది.

సాయంత్రం వర్షం కురిసే సూచనలు

బెంగళూరులోని చిన్నస్వామి మైదానంలో జరగనున్న ఈ పోరుకు వర్షం అడ్డంకిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఆకాశం మేఘావృతమై ఉండటంతోపాటు, సాయంత్రం వేళ జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ అంచనాలు సూచిస్తున్నాయి. వర్షం కురిస్తే నాణేల టాస్ ఆలస్యం కావచ్చు. ఆట ప్రారంభమైన తర్వాత వర్షం పడితే కొంతసేపు నిలిపివేయాల్సి రావచ్చు. పరిస్థితులను బట్టి నిర్ణీత ఆట సమయాన్ని తగ్గించే అవకాశమూ ఉంటుంది.

ఇరు జట్లకు చావోరేవో!

ఇప్పటికే జరిగిన నాలుగు పోరుల్లో భారత్, వెస్టిండీస్ జట్లు చెరో రెండు విజయాలు సాధించాయి. దీంతో చివరి మ్యాచ్‌లో గెలిచే జట్టుకే పోటీల శ్రేణి దక్కనుంది. భారత జట్టు స్వదేశంలో విజయంతో ముగించాలని భావిస్తుండగా, వెస్టిండీస్ జట్టు కూడా సిరీస్‌ను కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. బ్యాటర్లు వేగంగా పరుగులు సాధించడం, బౌలర్లు ప్రత్యర్థిని కట్టడి చేయడం ఈ పోరులో కీలకం కానుంది.

మ్యాచ్ రద్దయితే ఏం జరుగుతుంది?

వర్షం కారణంగా ఆట నిర్వహించడం సాధ్యం కాకపోతే, నిర్ణీత పోటీ నిబంధనల ప్రకారం ఫలితాన్ని నిర్ణయిస్తారు. మ్యాచ్‌లో ఫలితం తేలకపోతే ఇరు జట్లు సమంగా నిలిచే అవకాశం ఉంది. అయితే వర్షం పడినంత మాత్రాన మ్యాచ్ రద్దవుతుందని చెప్పలేం. వర్షం ఆగిన తర్వాత మైదానం ఆటకు అనుకూలంగా ఉంటే, నిర్ణీత సమయాన్ని తగ్గించి పోటీని నిర్వహించవచ్చు.

అభిమానుల ఆశలపై వరుణుడి ప్రభావం

ఇరు జట్ల మధ్య హోరాహోరీగా సాగిన పోటీలకు చివరి మ్యాచ్ ఉత్కంఠభరిత ముగింపు ఇవ్వాలని అభిమానులు ఆశిస్తున్నారు. వర్షం ఆటకు అంతరాయం కలిగించకుండా ఉంటే పూర్తిస్థాయి పోటీని వీక్షించే అవకాశం ఉంటుంది. వరుణుడు సహకరిస్తాడా? భారత్ విజయం సాధిస్తుందా? లేక వెస్టిండీస్ జట్టు పైచేయి సాధిస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

కుల్‌దీప్‌ను వదులుకోవడం ఢిల్లీకి నష్టమేనా?

ఢిల్లీ జట్టు నిర్ణయాలపై ఆకాశ్ చోప్రా ప్రశ్నలు

ఆటగాళ్ల మార్పిడితో లక్నోకే ఎక్కువ ప్రయోజనమా?

క్రీడా విభాగం: వచ్చే ఏడాది జరిగే ఐపీఎల్ క్రికెట్ పోటీలకు ముందే ఢిల్లీ జట్టు ఆటగాళ్ల మార్పిడి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. స్టార్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను లక్నో జట్టుకు పంపించడం, రిషభ్ పంత్ విషయంలో తీసుకున్న నిర్ణయాలపై మాజీ భారత క్రికెటర్ ఆకాశ్ చోప్రా పలు ప్రశ్నలు లేవనెత్తాడు. ఆటగాళ్ల మార్పిడి వల్ల ఢిల్లీ కంటే లక్నో జట్టుకే ఎక్కువ ప్రయోజనం కలిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాడు.

కుల్‌దీప్ లేని లోటును ఎలా భర్తీ చేస్తారు?

భారత జట్టులో కీలక మణికట్టు మాయగాడిగా గుర్తింపు పొందిన కుల్‌దీప్ యాదవ్ సేవలను కోల్పోవడం ఢిల్లీకి పెద్ద లోటు కావచ్చని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. ప్రత్యర్థి బ్యాటర్లను తన బంతులతో ఇబ్బంది పెట్టగల సామర్థ్యం కుల్‌దీప్‌కు ఉందని పేర్కొన్నాడు. అతడి స్థానంలో అదే స్థాయి ప్రదర్శన చేయగల మరో స్పిన్నర్‌ను తీసుకోవడం అంత సులభం కాదని తెలిపాడు.రిషభ్ పంత్ ప్రతిభావంతుడైన బ్యాటర్ అయినప్పటికీ, అతడి రాకతో జట్టుకు ఎంతవరకు ప్రయోజనం కలుగుతుందో పరిశీలించాల్సిన అవసరం ఉందని చోప్రా అభిప్రాయపడ్డాడు. జట్టు కూర్పు, ఆటగాళ్ల స్థానాలు, ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించాడు.

నటరాజన్ మార్పిడిపైనా సందేహాలు

వేగ బౌలర్ టీ. నటరాజన్‌ను హైదరాబాద్ జట్టుకు పంపించి, స్పిన్నర్ జీషాన్ అన్సారీని ఢిల్లీ జట్టులోకి తీసుకోవడంపైనా చోప్రా ప్రశ్నలు లేవనెత్తాడు. కుల్‌దీప్ వెళ్లిపోయిన నేపథ్యంలో స్పిన్ విభాగాన్ని మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు. జట్టులో ఇప్పటికే అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్ వంటి స్పిన్నర్లు ఉన్నప్పటికీ, కొత్తగా వచ్చిన ఆటగాళ్లు ఎంతవరకు రాణిస్తారన్నది కీలకమని తెలిపాడు.

ఢిల్లీ జట్టు కూర్పుపై చర్చ

గత కొన్ని సీజన్లలో ఆశించిన విజయాలు సాధించలేకపోయిన ఢిల్లీ జట్టు, వచ్చే పోటీల కోసం మార్పులు చేపడుతోంది. జట్టులోకి కొత్త ఆటగాళ్లను తీసుకోవడంతో పాటు, కోచింగ్ విభాగంలోనూ మార్పులు చేస్తోంది. అయితే ఆటగాళ్ల మార్పిడి ద్వారా జట్టు బలపడిందా? లేక కీలక ఆటగాళ్లను కోల్పోయిందా? అన్నది వచ్చే పోటీల్లోనే తేలనుంది.

వేలంపాటపై ఆసక్తి

వచ్చే ఏడాది పోటీలకు ముందు జరగనున్న ఆటగాళ్ల వేలంపాట ఢిల్లీ జట్టుకు కీలకం కానుంది. బ్యాటింగ్, స్పిన్ బౌలింగ్, వేగ బౌలింగ్ విభాగాల్లో అవసరమైన ఆటగాళ్లను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. సరైన ఆటగాళ్లను తీసుకుంటే కుల్‌దీప్ లోటును కొంతవరకు భర్తీ చేసే అవకాశం ఉంటుంది.మొత్తంగా ఢిల్లీ జట్టు తీసుకున్న నిర్ణయాలపై ఆకాశ్ చోప్రా వ్యక్తం చేసిన అభిప్రాయాలు క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీశాయి. రిషభ్ పంత్ రాకతో జట్టు ఎంతవరకు బలపడుతుంది? కుల్‌దీప్ లేని లోటును ఎలా అధిగమిస్తుంది? అన్నది వచ్చే పోటీల్లో ఆసక్తికరంగా మారనుంది.

రెండు మూడు సినిమాలతో కనిపించకుండా మాయం అయ్యింది.

తెలుగు సినీ పరిశ్రమలో కొంతమంది నటీనటులు తమ అందం, అభినయంతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటారు. అయితే వరుసగా సినిమాలు చేసినప్పటికీ, కొంతకాలం తర్వాత వెండితెరకు దూరమవుతుంటారు. అలాంటి నటీమణుల్లో ఒకరు సలోని. ఒకప్పుడు తెలుగు ప్రేక్షకులను తన అందంతో, నటనతో ఆకట్టుకున్న ఈ భామ.. ముఖ్యంగా సునీల్ హీరోగా నటించిన మర్యాద రామన్న సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అప్పట్లో ఆమెను చూసిన ప్రేక్షకులు ఇప్పుడు ఆమె ఎలా ఉందో తెలుసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కమెడియన్‌గా తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన సునీల్.. ఆ తర్వాత హీరోగా మారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆయన హీరోగా నటించిన అందాల రాముడు మంచి గుర్తింపు తెచ్చిపెట్టగా, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన మర్యాద రామన్న ఆయన కెరీర్‌లో మరో కీలక చిత్రంగా నిలిచింది. 2010లో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సాధారణ కథకు భిన్నమైన నేపథ్యం, ఆసక్తికరమైన కథనం, కామెడీతో పాటు ఉత్కంఠను కలగలిపిన తీరు ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కమెడియన్‌గా తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన సునీల్.. ఆ తర్వాత హీరోగా మారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆయన హీరోగా నటించిన అందాల రాముడు మంచి గుర్తింపు తెచ్చిపెట్టగా, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన మర్యాద రామన్న ఆయన కెరీర్‌లో మరో కీలక చిత్రంగా నిలిచింది. 2010లో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సాధారణ కథకు భిన్నమైన నేపథ్యం, ఆసక్తికరమైన కథనం, కామెడీతో పాటు ఉత్కంఠను కలగలిపిన తీరు ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా

జైలర్ 2 బాక్సాఫీస్ సునామీ.. రజినీకాంత్ తొలి రోజు కలెక్షన్స్ రికార్డులు బద్దలు..

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా తెరకెక్కిన సంచలన విజయం సాధించిన 'జైలర్' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన లేటెస్ట్ మూవీ 'జైలర్ 2' (జీఖుఅశ్రీవతీ 2). ముందు నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంపై టాలీవుడ్, కోలీవుడ్ వర్గాల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. ఈ క్రమంలో అక్టోబర్ 15న ఈ చిత్రం అడియన్స్ ముందుకు వచ్చింది. తాజాగా ఈ సినిమా మొదటి రోజు బాక్సాఫీస్ కలెక్షన్లకు సంబంధించిన అంచనాలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. రజినీకాంత్ నటనతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలోని 'కూలీ' చిత్రం తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 151 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి అప్పట్లో సరికొత్త రికార్డు సృష్టించింది. అయితే, ఇప్పుడు 'జైలర్ 2' సినిమా ఆ రికార్డును అధిగమించింది. మొదటి భాగం ఇచ్చిన హైప్ కారణంగా, సీక్వెల్‌పై అంచనాలు తారాస్థాయికి చేరాయి.మొదటి భాగంలో టైగర్ ముత్తువేల్ పాండియన్ పాత్రలో రజినీకాంత్ చూపించిన మాస్ యాక్షన్ , అనిరుధ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాను వేరే లెవెల్‌కు తీసుకెళ్లాయి. ఇప్పుడు 'జైలర్ 2' చిత్రంలో మరింత పవర్‌ఫుల్ యాక్షన్ ఎపిసోడ్స్, హై-వోల్టేజ్ డ్రామా ఉండనున్నట్లు తెలుస్తోంది. సినిమా విడుదలైన మొదటి రోజే వంద కోట్ల క్లబ్‌లో చేరడంతో పాటు, ప్రీ-సేల్స్ ద్వారా సరికొత్త సంచలనాలు సృష్టించడానికి ఈ చిత్రం సిద్ధమవుతోంది.

నివేదికల ప్రకారం ఈ సినిమా తొలిరోజే రూ. 100 కోట్లకు పైగా వసూలు చేస్తుందని సినీ పరిశ్రమ నిపుణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాతో బాక్సాఫీస్ వద్ద రజినీకాంత్ మరోసారి తన స్టామినా ఏంటో నిరూపించనున్నారు.ఈ వసూళ్లపై క్లారిటీ రావాలంటే నిర్మాణ సంస్థ అయిన సన్ పిక్చర్స్ చేసిన ప్రకటనలోనే ఉంది. రజినీకాంత్ గత చిత్రం 'కూలీ'ని కూడా సన్ పిక్చర్స్ నిర్మించిందన్నది గమనార్హం.

ఎలాంటి డైట్ లేదు.. ఇంత ఫిట్‌గా ఉండటానికి కారణం అదే

బాలనటిగా సినీరంగ ప్రవేశం చేసి, ఆ తర్వాత సౌత్ ఇండియన్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న అందాల తార హన్సిక మోత్వానీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అప్పట్లో 'శాకా లకా బూమ్ బూమ్' సీరియల్ తో పాటు తెలుగు, తమిళ చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన హన్సిక, ప్రస్తుతం 34 ఏళ్ల వయసులోనూ అంతే అందంగా, ఫిట్‌గా కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. అయితే ఆమె అంత ఫిట్‌గా ఉండటానికి ఎలాంటి కఠినమైన డైట్ లేదా వర్కౌట్లు ఫాలో అవుతుందనే విషయంపై తాజాగా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.సాధారణంగా నటీమణులు అంటే కఠినమైన డైట్ చార్ట్స్, గంటల తరబడి జిమ్‌లో కసరత్తులు చేస్తుంటారని భావిస్తారు. కానీ హన్సిక మోత్వానీ మాత్రం తాను ఎలాంటి స్ట్రిక్ట్ డైట్ ఫాలో కానని స్పష్టం చేశారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ రహస్యాన్ని పంచుకుంటూ.. తాను ఫిట్‌గా ఉండటానికి ప్రధానంగా 'పిలేట్స్' వర్కౌట్ ఎక్కువగా చేస్తానని తెలిపారు. శరీరాన్ని వంచడం, ఫ్లెక్సిబిలిటీ పెంచుకోవడం , కోర్ స్ట్రెంత్ కోసం పిలేట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.సాధారణంగా నటీమణులు అంటే కఠినమైన డైట్ చార్ట్స్, గంటల తరబడి జిమ్‌లో కసరత్తులు చేస్తుంటారని భావిస్తారు. కానీ హన్సిక మోత్వానీ మాత్రం తాను ఎలాంటి స్ట్రిక్ట్ డైట్ ఫాలో కానని స్పష్టం చేశారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ రహస్యాన్ని పంచుకుంటూ.. తాను ఫిట్‌గా ఉండటానికి ప్రధానంగా 'పిలేట్స్' వర్కౌట్ ఎక్కువగా చేస్తానని తెలిపారు. శరీరాన్ని వంచడం, ఫ్లెక్సిబిలిటీ పెంచుకోవడం , కోర్ స్ట్రెంత్ కోసం పిలేట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.సాంప్రదాయకంగా జిమ్‌లో చేసే హెవీ వెయిట్ లిఫ్టింగ్ కంటే తన సొంత శరీర బరువుతో చేసే వర్కౌట్లకే హన్సిక ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఉదయాన్నే నిద్రలేచి జిమ్‌కి జాగింగ్ చేస్తూ వెళ్లడం ఆమె దినచర్యలో భాగం. జిమ్‌లో బరువులు ఎత్తడం తనకు బోర్ కొడుతుందని, అందుకే బాడీ వెయిట్ ఎక్సర్‌సైజెస్‌తో పాటు స్విమ్మింగ్, సైక్లింగ్, యోగా వంటి వాటిని తన రొటీన్‌లో చేర్చుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యోగా చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉండటంతో పాటు ఒత్తిడి దూరమవుతుందని ఆమె వెల్లడించారు.

నవరసాలు పండిస్తున్న ఆ కంటెస్టెంట్.

అంచనాలకు తగ్గట్టుగానే బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 రసవత్తరంగా, ఆసక్తికరంగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే సక్సెస్ ఫుల్ గా ఐదు వారాలు కంప్లీట్ చేసుకుంది. ఇక ఆరోవారం కూడా దాదాపు ఎండింగ్ కు వచ్చేసింది. ఇక మొదటి వారంలో చైత్ర, చరణ్ ఎలిమినేట్ అయ్యారు. అయితే వీరిలో చరణ్ మళ్లీ రీఎంట్రీ ఇచ్చాడు. రెండో వారంలో కృష్ణుడు బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చేశారను. మూడవ వారం ఎలిమినేషన్ లేకపోయినా వైల్డ్ కార్డు ద్వారా అదే వారం హౌస్ లోకి అడుగుపెట్టిన మిథిలేష్ రెడ్డి బిగ్ బాస్ ఇచ్చిన రూ. 15 లక్షల క్యాష్ ప్రైజ్ తీసుకొని బయటకు వెళ్లిపోయాడు. ఇక నాలుగవ వారం సృష్టి ఎలిమినేట్ కాగా, ఐదవ వారం చరణ్, అపూర్వ ఇద్దరూ ఎలిమినేట్ అయ్యి బయటకు వెళ్లిపోయారు. ఇక ఆరోవారం ఎలిమినేట్ అవుతారన్న దానిపై ఆసక్తి నెలకొంది. మరోవైపు బిగ్ బాస్ టాప్- 5 కంటెస్టెంట్స్ ఎవరు? కప్పు ఎవరు గెలుస్తారు? అన్న విషయాలపై చాలా మంది తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బిగ్ బాస్ సీజన్ 2 విన్నర్ కౌశల్ మండా బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 విన్నర్ ఎవరన్నదానిపై ఒక వీడియో రిలీజ్ చేశాడు.

ఈ వీడియోలో మాట్లాడిన కౌశల్ ఇప్పుడే బిగ్ బాస్ తెలుగు సీజన్ 110 విన్నర్ ఎవరో గెస్ చేయడం చాలా కష్టతరమైన విషయం అని తెలిపారు. ఎందుకంటే ఆడియన్స్ ఎప్పుడు ఎవరికీ ఎలా కనెక్ట్ అవుతారో ఎవరికి తెలియదని తెలిపారు. అయితే మనం ఏదైనా ఒక వీడియో చేస్తే ఆ వీడియో కింద వచ్చే కామెంట్ల ద్వారా మాత్రం మనం టాప్ ఫైవ్ కంటెస్టెంట్లను గెస్ చేయవచ్చని కౌశల్ అంచనా వేశాడు. ఇటీవల తాను పెట్టిన ఒక వీడియో కింద దాదాపు ఒక వెయ్యి వరకు త్రిగుణ్, రోహిత్ గురించే కామెంట్లు వచ్చాయని రోహిత్ వెల్లడించాడు. 'నా అభిప్రాయం ప్రకారం టాప్ 5 కంటెస్టెంట్లుగా త్రిగుణ్, రోహిత్ ఉంటారు. హౌస్ లో కంటెస్టెంట్ గా కొనసాగుతున్న త్రిగుణ్ ప్రస్తుతం నవరసాలు పండిస్తూ తనదైన శైలిలోనే దూసుకుపోతున్నాడు. ఇక కామన్ మ్యాన్ క్యాటగిరిలో భాగంగా హౌస్ లోకి అడుగు పెట్టిన రోహిత్ కూడా టాప్ 5 కంటెస్టెంట్లలో ఒకరుగా ఉంటాడు. అయితే రోహిత్ ఇటీవల ఓ లవ్ ట్రాక్ కారణంగా కాస్త లవ్ లో ఎక్కువగా ఇన్వాల్వ్ అయ్యారేమననిపిస్తోంది. తన సోషల్ లైఫ్ ని కాస్త బ్యాలెన్స్ చేసుకొని గేమ్ మీద కాన్సన్ట్రేషన్ చేస్తే రోహిత్ టాప్ ఫైవ్ లో కచ్చితంగా ఉంటాడు.

అమ్మాయి, అబ్బాయి ఎవరైనా సరే నచ్చితే పెళ్లి చేసుకుంటా.

తెలుగు ప్రేక్షకులకు నటి స్నిగ్ధ నయని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తనదైన నటనతో, విభిన్నమైన హావభావాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె.. సినిమాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ముఖ్యంగా ప్యాంట్, షర్ట్ వేసుకొని మగరాయుడిలా కనిపిస్తూ తనదైన శైలిలో నటించి మెప్పించారు. అయితే ఇటీవల ఆమెకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందులో ఆమె ఓ అమ్మాయిని పెళ్లి చేసుకున్నట్లుగా కనిపించడంతో నెటిజన్లు రకరకాలుగా చర్చించుకున్నారు. తాజాగా ఈ వీడియోపై స్నిగ్ధ స్పందిస్తూ అసలు విషయం వెల్లడించారు. స్నిగ్ధ నయని అలా మొదలైంది సినిమాతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత మేం వయసుకు వచ్చాం, దమ్ము, ప్రేమ ఇష్క్ కాదల్, 'చందమామ కథలు', 'టైగర్', 'కళ్యాణ వైభోగమే, ఓ బేబీ వంటి చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. తనకు వచ్చిన పాత్రల్లో ప్రత్యేకత చూపిస్తూ మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. ప్రస్తుతం సినిమాల్లో పెద్దగా కనిపించకపోయినా, సింగర్‌గా పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.ఇటీవల స్నిగ్ధ నయని ఓ అమ్మాయిని పెళ్లి చేసుకున్నట్లుగా ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో ఆమె నిజంగానే పెళ్లి చేసుకున్నారా? అంటూ చాలామంది ప్రశ్నలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, ఆ వీడియో వెనుక ఉన్న అసలు విషయాన్ని వివరించారు. చిన్న చిన్న గొడవలకే ప్రేమలో ఉన్నవారు విడిపోతున్నారని, అలా చేయకుండా మంచి

అప్పట్లో ఊపేసింది.. ఇప్పుడు కనిపించకుండా మాయం అయ్యింది

తెలుగు సినీ పరిశ్రమలో కొందరు హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసినా ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటారు. అందం, అభినయంతో పాటు తెరపై తమదైన ముద్ర వేస్తారు. అలాంటి నటీమణుల్లో ఒకరు కామ్నా జెత్మలానీ. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస అవకాశాలతో సందడి చేసిన ఈ బ్యూటీ.. గోపీచంద్ హీరోగా నటించిన 'రణం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. అయితే కొంతకాలం పాటు సినిమాల్లో కనిపించిన ఆమె.. ఆ తర్వాత అనూహ్యంగా వెండితెరకు దూరమయ్యారు. ఇంతకీ ఇప్పుడు ఆమె ఎలా ఉన్నారు? ఏం చేస్తున్నారు? గోపీచంద్ కెరీర్‌లో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న చిత్రాల్లో 'రణం' ఒకటి. అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో గోపీచంద్ సరసన కామ్నా జెత్మలానీ హీరోయిన్‌గా నటించారు. తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకర్షించిన ఆమెకు ఈ చిత్రం మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఈ సినిమా తర్వాత కామ్నా పేరు టాలీవుడ్‌లో బాగానే వినిపించింది. అయితే 'రణం' మాత్రమే కాకుండా ఇతర తెలుగు సినిమాల్లోనూ ఆమె నటించారు. అల్లరి నరేష్‌తో కలిసి 'బెండప్పారావు ఆర్.ఎం.పి.' సినిమాలోనూ కనిపించారు. గోపీచంద్ కెరీర్‌లో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న చిత్రాల్లో 'రణం' ఒకటి. అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888